




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 353, పేజీలు - 08

మంగళవారం, ఏప్రిల్ 9, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati









## కేసీఆర్‌కు కరెంట్ షాక్ తప్పదా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై సైలెంట్‌గా మరో విచారణ ప్రారంభమైంది. ఇప్పటికే కాళేశ్వరం నిర్మాణంలో అవినీతిపై విచారణకు రిటైర్డ్ జడ్జిని నియమించింది. తాజాగా విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ ఒప్పందాల్లో అవకతవకల్ని బయటపెట్టేందుకు ప్రభుత్వం నియమించిన కమిటీ పని మొదలుపెట్టింది. గత ప్రభుత్వం కాంపిటేటివ్ బిడ్డింగ్‌కు వెళ్లకుండా నామినేషన్ల ప్రాతిపదికన పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడం, ఛత్తీస్‌గఢ్ డిస్కంల నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి.

**రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో..**

అక్రమాలపై న్యాయ విచారణ జరిపేందుకు పాట్నా హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ'గా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. ఈమేరకు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి న్యాయ విచారణ ప్రారంభించారు. సమాచారం, సాక్ష్యాలు, ఆధారాలను ఎవరైనా కమిషన్ దృష్టికి తీసుకురావచ్చని

6లో

## మోదీపై ఈసీకి ఫిర్యాదు

- కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర కనిపిస్తోందన్న మోదీ
- మోదీ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకత్వం
- ఆర్ఎస్ఎస్ తన పాత మిత్రుడైన ముస్లిం లీగ్‌ను గుర్తుచేసుకుంటోందన్న ఖర్గే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో 'న్యాయ్ పత్ర్ ' ను ప్రధాని నరేంద్ర మోదీ ముస్లిం లీగ్ తో పోల్చారు. హస్తం పార్టీ మేనిఫెస్టో చూస్తుంటే, అందులో ముస్లిం లీగ్ ముద్ర కనిపిస్తోందని విమర్శించారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ హైకమాండ్ భగ్గుమంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత జైరాం రమేశ్ స్పందిస్తూ

6లో

## కవితకు ఎదురుదెబ్బ

**- మధ్యంతర బెయిల్ నిరాకరణ**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆమెకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్న ఈడీ వాదనలతో న్యాయమూర్తి కావేరి భవేజా ఏకీభవించారు.

6లో

## మీరు అడగండి, మేము నెరవేరుస్తాం

**- ప్రజా మేనిఫెస్టో'లో భాగం కావాలని ప్రజలకు కూటమి పిలుపు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో టీడీపీ - బీజేపీ - జనసేన కూటమిగా పోటీలో నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి సంయుక్తంగా విడుదల చేయనున్న 'ప్రజా మేనిఫెస్టో'లో ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేలా చర్యలు చేపట్టింది. మేనిఫెస్టోలో రూపొందించే ప్రధాన అంశాలపై సలహాలు, సూచనలను స్వీకరించేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు.

6లో



## ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిని తోసిపుచ్చిన కృష్ణా ట్రైబ్యునల్



**హైదరాబాద్/ న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కృష్ణా జలాల వివాదాలపై కృష్ణా ట్రిబ్యునల్ విచారణ జరిపింది. కృష్ణా జలాల వివాదంపై తమ స్టేట్‌మెంట్ దాఖలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం మరింత గడువు కోరింది. ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు ఉన్నందున స్టేట్‌మెంట్ సమర్పించడానికి సమయం కావాలని ఏపీ సర్కార్ కోరింది. కానీ కృష్ణా ట్రైబ్యునల్ ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిని

6లో

## నన్ను దొంగ దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది

**- కొడంగల్‌లో రేవంత్ కీలక వ్యాఖ్యలు**

- కొడంగల్‌లో నేతలతో రేవంత్ రెడ్డి సమావేశం
- ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచన
- కొడంగల్ ఆత్మగౌరాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆగ్రహం

కొడంగల్ (ప్రశ్న న్యూస్) తనను దొంగ దెబ్బతీయడం లక్ష్యంగా తెరవెనుక గూడు పుఠాణి జరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీని పడేయాలని కొంత మంది ఈ ప్రాంతంలో తిరుగుతున్నారని అన్నారు. కొడంగల్ పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి

6లో



## సిట్ ఆఫీసు వద్ద కీలక ఫైల్స్ దగ్ధం

**- అవి చంద్రబాబు అక్రమ కేసుల పత్రాలేనా.?**



**తాడేపల్లి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల వేళ కొత్త అంశం చర్చనీయాంశం అవుతోంది. గతేడాది విపక్ష నేత చంద్రబాబుపై నమోదైన అక్రమ కేసులకు సంబంధించిన ఫైల్స్ ను అధికార పార్టీ కనుమరుగు చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. సిట్ కార్యాలయంలో చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులకి సంబంధించిన ఫైల్స్ కాల్చేశారని టీడీపీ ఓ పోస్టు చేసింది. ఫైల్స్ కాల్చివేతకు సంబంధించి ఓ వీడియోను కూడా జత చేసింది. ఈ వ్యవహారంతో సీఐడీ అధికారులు కుట్ర చేస్తున్నారంటూ టీడీపీ ఆరోపణలు

6లో

## జగన్ పాలనలో వైఎస్సార్ పాలన ఆనవాళ్లు కనిపించవు

- వైఎస్ పాలనతో జగన్ పాలనకు పోలికే లేదన్న షర్మిల
- వివేకా హత్య కేసు నిందితుడు అవినాశ్ కు మళ్లీ టికెట్ ఇచ్చారని మండిపాటు
- హంతకులకు ఓటు వేయొద్దని పిలుపు

**కడప (ప్రశ్న న్యూస్)** తన తండ్రి వైఎస్సార్ పాలనకు, జగన్ పాలనకు మధ్య ఎలాంటి పోలిక లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. వైఎస్ పాలనతో జగన్ కు పోలికే లేదని భూతద్దం పెట్టి వెతికినా కనీస ఆనవాళ్లు కూడా కనిపించవని చెప్పారు. వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డి నిందితుడని సీబీఐ చెప్పిందని కాల్ రికార్డులు, గూగుల్ మ్యాప్స్ ఉన్నాయని తెలిపిందని గుర్తు చేశారు. అవినాశ్ హస్తం ఉందని అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ అవినాశ్ ను కాపాడుతున్నారని మండిపడ్డారు. బస్సు యాత్రలో భాగంగా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఆమె ప్రచారాన్ని

6లో



## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు

**- ఆ గెస్ట్ హౌస్ లో పోలీసుల తనిఖీలు?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇది ఓ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్ రావుది అని ప్రచారం సాగుతోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందం డెన్ గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోందని సమాచారం.



6లో

## గుడ్‌న్యూస్ చెప్పిన హైదరాబాద్ మెట్రో

**- మళ్లీ అందుబాటులోకి ఆ 3 ఆఫర్లు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉగాది పండగ వేళ హైదరాబాద్ నగరవాసులకు మెట్రో రైల్ కార్పొరేషన్ గుడ్‌న్యూస్ చెప్పింది. మార్చి 31 వ తేదీతో ముగిసిన రాయితీలను ఎత్తివేస్తూ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్న హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తిరిగి వాటిని పునరుద్ధరించింది. ఈ రాయితీలను మరో 6 నెలలపాటు పొడిగించినట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయంతో నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉగాది వేడుకల్లో భాగంగా సూపర్



6లో



ప్రజాప్రశ్న



# ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎలక్షన్ లో ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించిన ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆత్మీయులతో మాట్లాడుతూ పార్టీ మారుతున్నారన్న సమాచారం మేరకు పోయిన వాళ్ళు చెత్త ఉన్నదంతా ఉత్తమమైన వాళ్లు అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల సపోర్ట్ తోని నేను పోటీ చేస్తున్నాను నేను చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటి ఎమ్మెల్యే భూపతిరెడ్డి శిలాఫలకాలు వేస్తూ ఇది నా కృషి అంటూ గొప్పలు చెప్తున్నా తాను ఏ ఒక్క హామీ కూడా అమలుపరచకుండా ఎన్నికల్లో ఓటు ఎలా అడుగుతారని ఆయన అన్నారు.ఎమ్మెల్యే స్థానంలో ఓడిపోవడం నిజాంబాద్ రూరల్ నుంచి ఎమ్మెల్యేగా నేను ఓడిపోవడం నా బలహీనత కాదు ప్రజలు మార్పు కోరుకున్నారు. ఆ తీర్పులు గౌరవిస్తూ మేము ఆ రోజు తప్పుకున్నాము వంద రోజుల్లో చేస్తానన్న పనులు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు కాబట్టి ఎంపీ అభ్యర్థిగా తాను ఎన్నికల్లో పాల్గొని గెలిచి వారికి తగిన బుద్ధి చెప్తానని అన్నారు.ఒకరేమో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి, బిజెపి అభ్యర్థి అరవింద్ ల పై ఎంపీగా గెలిచి గుణపాఠం చెప్తానని అన్నారు. ఎందుకంటే ముఖ్యమంత్రి కూతురును ఎంపీగా నేను వాడగొట్టిన అని అనుకుంటున్నాడు కానీ ఇప్పుడు గెలిచి చూపెపెట్టీ ఏ పని చేయలేవు అలాగే భూపతిరెడ్డి కూడా నాపై అబాండాలు మాట్లాడి అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచారు బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ ఎంపీపీ నల్లసారిక హన్మంతు రెడ్డి, జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్, మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్, హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ఐ.టి శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని (ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలోని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.డీ.అజీమ్ ఖాన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ముత్తారం మండల్ మైనార్టీ సెల్ ఎం.డీ.వాజిద్ పాషా ఎం.డీ.అలీం పాష డాక్టర్. ఎం.డి.మోయిన్ పాషా ఎం.డీ.మాయిష్ పాషా మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణ పరిధిలోని జామా మసీదు ఆవరణలో మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ ముందస్తుగా ముస్లిం సోదరి, సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు. మంథని మున్సిపల్ పరిధిలోని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాసాలు చేపట్టిన ముస్లింలతో రంజాన్ ఉపవాస దీక్షలు విరమింపజేశారు. మంత్రి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేస్తున్నారు.రంజాన్ పండుగను ముస్లింలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, రంజాన్ పండగను జరుపుకోవాలని మంత్రి కోరినారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇరు పార్టీల నుంచి కండువా కప్పుకున్న నాయకులు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కార్యకర్తల సమావేశానికి ఇరు పార్టీల నుంచి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి జీవన్ రెడ్డి డాక్టర్ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో పలు సంఘాల నుంచి పలు పార్టీల నుంచి 200 మంది జెనింగ్ కావడం జరిగింది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి ఎంపీటీసీలు జడ్పీటీసీలు పలు సంఘాల అధ్యక్షులు భూపతి రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చి పార్టీలో జాయిన్ అవుతున్నారు పార్టీలో జాయిన్ అయిన వారు కండువా కప్పి ఆహ్వానించారుకాంగ్రెస్ పార్టీ దేశ స్వతంత్రం వచ్చిన నుంచి ఉన్న పార్టీ ఇందిరమ్మ రాజమండ్రి సంతోషంగా జీవించే పార్టీ కాబట్టి సిద్ధాంతాలను నమ్మి పార్టీలో జాయిన్ అవుతున్నారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని ఏకపక్షంగా గెలిపిస్తామంటూ డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు.ఏ కార్యక్రమాలు చేయకుండానే 10 ఏళ్లు గడిపి బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓట్లు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే గానే నాకు చేతగా ఉండేది నా కొడుకు టికెట్ ఇవ్వమని అడిగిన వ్యక్తి ఇప్పుడు ఏడు నియోజకవర్గాల్లో సంబంధించిన ఎంపీగా ఎలా చేతనైతదని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బలరాజ్, సుభాష్ సురేందర్ గౌడ్,పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లో విశాఖ శ్రీ శారదాపీఠ పాలిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆర్కిటెక్ట్ యెందూరి సురేష్ బాబు, ఆలయ నిర్వాహకుల సహకారంతో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య వంగర త్రివేణి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య బాశెట్టి లత, చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, అవధాని ములుగు అంజయ్య, కటకం వెంకటరామ శర్మలు విచ్చేశారు.హాస్య బ్రహ్మ శంకరనారాయణ అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనములో పాల్గొన్న కవి పుంగవులు 60 మందిని శాలువా,జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య వంగర త్రివేణి మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న కవిసమ్మేళనానికి ఆహ్వానించడం తనకెంతో సంతోషాన్ని కలుగజేస్తుందని అన్నారు. ఈ ఆమని రాక పుడమికి పులకరింతలాంటిదన్నారు.మన సంస్కృతాంధ్ర కావ్యాలెన్నింటిలోనో వసంత ఋతు వర్ణనలు ఉన్నాయన్నారు.రాజులు ఈ వసంత కాలంలో ఆయా శోభాయమానమైన ఉద్యానవనాలలో విహరించి మనోల్లాసాన్ని పొందేవారని అన్నారు.ఆ పరంపర నేటి వరకు సాగుతూనే ఉందన్నారు.కవులు, కళాకారులు ఈ వసంత ఆగమనమంతోనే ఆనంద పరవశం పొందుతారని అన్నారు.ఈనాటి కవుల గానం అద్భుతంగా ఉందన్నారు. అందరు గొప్పకవులు అని, అనుభవం గడించినవారని పేర్కొన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్వచ్ఛమైన, నిర్మలమైన మనస్సుతో ఆలాపించిన కవితలు రస భావానుభూతిని కలిగించాయని అన్నారు. తెలుగువారి ఆచార సంప్రదాయాలతో పాటుగా సామాజిక, సాంస్కృతిక అంశాలను కవులు తమ తమ కవితల్లో వర్ణించారని అన్నారు. ఇక పండుగ విశేషాలను తెలుపూ ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం ప్రాశస్త్యాన్ని వివరించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం ఉగాది అంటే యుగానికి ఆది అని, నక్షత్రానికి ఆది అని అన్నారు. ఉగాదిని మనం చైత్ర శుక్లపాడ్యమి రోజున జరుపుంకుంటామని ఆన్నారు. ఋతువులన్నింటిలో చైత్రం శ్రేష్టమైందని అన్నారు. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావతార ధారి అయిన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన రోజునే ఉగాదిగా ఆచరణలోకి వచ్చినట్టు మన పురాణాలు తెలుపుతున్నాయని అన్నారు. ఈ రోజుననే బ్రహ్మ దేవుడు సృష్టిని ప్రారంభించినట్టుగా పెద్దలు చెబుతుంటారని అన్నారు. శాలివాహన చక్రవర్తి పట్టాభిషిక్తుడై శాలివాహన శకంతో యుగకర్తగా భాసిల్లడం వల్ల ఆయనకు స్మృతిగా ఉగాది జరుపుకుటున్నారని అన్నారు. ఉగాది పండుగలో అందరికి ఇష్టమైంది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనం అని అన్నారు. కటువు, కషాయం, తీపి, ఒగరు, లవణం, పులుపు మేళవింపు అని అన్నారు. దీనిని సేవించడం ద్వారా మానవులు తమ జీవితాల్లోని సుఖం, దు:ఖం, కష్టం, సంతోషం, బాధ, ఆనందం అవలీలగా భరిస్తారని అన్నారు. ఈ పచ్చడిలో శాస్త్రీయ - ఆధ్యాత్మిక అనుబంధం పరిమలిస్తుందని అన్నారు. పంచాంగ శ్రవణం ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్ దేశ కాల పరిస్థితులతో పాటు తిథి, వార, నక్షత్ర, రాశి, ఫల, యోగ విశేషాంశాలు తెలుస్తాయని అన్నారు.రాజ్య పూజ్యం, వ్యయ వివరాల పట్ల తెలుగువారు చాలా ఆసక్తిని కనబరుస్తారని అన్నారు.

ఈ సంబర్భంగా ఆచార్య వంగర త్రివేణి తాను రాసిన "ఉగాది పచ్చడి" అనే శీర్షిక మీద చక్కని కవితను ఆలాపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలక కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్, సభ్యులు నందూరి వెంకటేశ్వర రాజు,విజయలక్ష్మి, జనార్ధన్,నల్లగొర్ల శ్రీనివాసరావు,జీవి రావు,జిల్ మల్లేష్, ఉమా చంద్రశేఖర్, శివరామకృష్ణ, బారన్న,ఎంఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాల ఆవరణలో శనివారం ముందస్తుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు.



**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ దుస్తులతో అలరించారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం వినిపించారు. ఉగాది పచ్చడి తయారు చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది విశిష్టతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను, సహకరిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం సంస్కృతి సాంప్రదాయాలను అవగాహన చేసుకునేలా తీర్చిదిద్దడం మా పాఠశాల ఉద్దేశ్యం అని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి , స్రవంతి, పావని. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- మెదక్ జిల్లా ప్రత్యేక త్రాగునీటి అధికారిని, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీకేరి .



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** స్థానిక కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్, కన్నారం గ్రామాల్లో సోమవారం మెదక్ జిల్లా త్రాగునీటి ప్రత్యేక అధికారిని, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీ కేరి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుతో సందర్శించారు. ఈసందర్భంగా త్రాగునీటిప్రత్యేకఅధికారిని,ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీ కేరి మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. గ్రామాల్లో, మండలాల్లో ,మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ కి చెందిన శ్రీనుకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.5లక్షలు మంజూరయ్యాయి. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు చెక్కురుపైన నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నాయకులు..!!

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. మా ప్రభుత్వంలో మేము ఇచ్చిన నలుగు గ్యారంటీలు అమలు చేశాం త్వరలో మిగిలిన హామీలు కుడా అమలు చేస్తామన్నారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కరుస్తూ దొంగ దీక్షలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. పదవీ అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావుకు ప్రజలు గుర్తు రాలేదా, రైతులను మోసాం చేశానన్న పశ్చాత్తాపం కేసీఆర్ కు లేదు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. 2017లో రైతులకు బేడీలు వేసింది మీరు కాదా.వర్షాభావం వల్ల ఏర్పడిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరువు వచ్చిందని ప్రజలకు బూటకపు మాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరు.కెసిఆర్ ఇంజినీర్ తెలివితో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లోపంతో గేట్లు కుంగిపోతే అందులోని నీటిని సముద్రంలోకి విడిచి కరువులో భాగస్వాములైనారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిజెపి బిఆర్ఎస్ నేతలు రోడ్డున పడ్డారు. మెదక్ జిల్లా వెనుకబడడానికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ జిల్లా నిధులను సిద్దిపేటకు తీసుకువెళ్లారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రామా గౌడ్ నర్సాపూర్ మండలం ఉపాధ్యక్షులు నర్సింలు, విజయ్ కుమార్, నాగేష్, మల్లేష్ యదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది ఏర్పాట్ల పర్యవేక్షణపై ఈఓ పెద్ది రాజు



**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** ఈ సందర్భం మాట్లాడుతూ కంట్రోల్ రూములోని సిబ్బంది పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు. కంట్రోల్ రూములోని స్క్రీనులలో ఎప్పటికప్పుడు క్షేత్రపరిధిలోని అన్ని ప్రదేశాలను, క్యూలైన్లను క్షుణ్ణంగా పరిశీలిస్తుండాలన్నారు. నిరంతరం అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.జరిగే ప్రభోత్సవం, రాత్రి జరిగే వీరాచార విన్యాసాలు అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాల ఏర్పాట్లన్నింటిని ఎటువంటి లోపం లేకుండా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభోత్సవం, వీరాచార విన్యాసాలు - అగ్నిగుండ కార్యక్రమాలలో తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలను తీసుకోవాలని దేవస్థానం భద్రతా విభాగం అధికారిని ఆదేశించారు. భద్రతా చర్యలకు సంబంధించి పోలీస్ శాఖ వారితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని కూడా సూచించారు.క్యూలైన్ల పరిశీలన సందర్భంగా మాట్లాడుతూ క్యూలైన్లలో అన్ని ఫ్యాన్లు నిరంతరంగా పని చేసేవిధంగా చూడాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా నిరంతరం అల్పాహారం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లను అందిస్తుండాలన్నారు.స్వామివారి నివేదన తదితర కైంకర్యాలకు దర్శనాలు ఆపిన సమయములో ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు విషయాన్ని తెలియజెబుతుండాలన్నారు.ఈ పరిశీలనలో భాగంగా పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గాంధీని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీ రామ్ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాలనీ వాసులకు తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివ కుమార్, ఉపాధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నారాయణమ్మ, వసంత. మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి. పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్ని పేర, సాంబ శివరావు, బంగారెడ్డి ,జెటి సెక్రటరీ: నర్సింహారెడ్డి, కె. శ్రీనివాస్, వాణి , డా. మల్లేష్, ప్రసాద్ రావు, రఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ:,వరాలు, సుధ , తిరుపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, వసంతరావు, నారాయణమ్మ, లక్ష్మి, మహేందర్ సింగ్, రెహమాన్, టీవీ నారాయణ, ధనుజే, బి. పుల్లయ్య, ఈశ్వరయ్య, గురుమూర్తి బాస్కర్ రావు సోమయ్య., పత్రుడు, పగిడి వేంకటేశ్వరులు. జర్నలిస్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మతోన్మాద శక్తులను ఓడించి, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించండి

**- సిపిఎం , సిపిఐ జిల్లా కార్యదర్శిలు ఏ.మల్లేశం, టీఎం ఖలేక్.**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద శక్తులకు ఓట్లు వేయకుండా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు ఓట్లువేసి గెలిపించాలని సిపిఎం , సిపిఐ జిల్లా కార్యదర్శిలు ఏ.మల్లేశం, టీఎం ఖలెక్ అన్నారు. సోమవారం స్థానిక నర్సాపూర్ సిపిఐ కార్యాలయంలో వామపక్షాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లూటీ చేస్తూ, దేశ సంపద పుర్తిక కార్పొరేట్ వ్యక్తులకు, శక్తులకు దనదతం చేస్తుందని అన్నారు. మూఢ విశ్వాసాలు, అప్రజాస్వామికంగా పరిపాలన చేస్తూ దేశని బ్రస్తుపట్టిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే నల్లధనం తెస్తానని చెప్పిన, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన అమలు చేయడంలో ఋజువులేదన్నరు. దేశంలో రాజకీయ అవసరాలకోసం మత కలోలలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ది పొందుతుందని ఆయన అన్నారు. భారత దేశం భినత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో మతోన్మాద శక్తులను ఒడించల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. దేశం కోసం ప్రజలకోసం నిరంతరం పనిచేస్తున్న లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ , సిపిఎం నాయకులు రాజగౌడ్, మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు, మల్లేశం, నందం, స్వామి, నాగమణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ పరిధిలో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రాష్ట్రంలో తాగునీటి సమస్యలను. అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రజలు సహకరించాలని రానున్న కాలంలో ఎండ తీవ్రత మరింత పెరగనున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కను వృధా కాకుండా వాడుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ త్రాగునీటికి మరియు వ్యవసాయానికి సంబంధించిన ఇబ్బందులను పరిష్కరించడానికి ఇరిగేషన్ అధికారులతో తమ మంత్రులు అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని పూర్తిస్థాయిలో వేసవిలో ఏర్పడే సమస్యలను అధిగమించడానికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మంథని లో సైతం రానున్న రోజుల్లో తాగునీటి కి సమస్య ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తాగునీటికి సంబంధించిన ఫిల్టర్ బెడ్ ను సైతం పునరుద్ధరిస్తామని, ప్రజలకు ఏమైనా అసౌకర్యాలు ఉంటే మున్సిపల్ చైర్మన్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఐలి ప్రసాద్. సురేందర్ రెడ్డి. శశిభూషణ్ కాచే. చొప్పకట్ల హనుమంతు. నూకల బానయ్య. బండారి ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

# యుగానికి ఆది ఉగాధి

## (ఉగాధి పండగ సందర్భంగా ప్రత్యేకం)



పురాణాలు, ఇతిహాసాల ప్రకారం, చైత్రమాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు సృష్టి ప్రారంభమైనట్లు తెలుస్తుంది. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం "ఉగాది" ఆచరణలోకి వచ్చిందని చాలా మంది విశ్వసిస్తారు.

### ఉగాది పండుగ పూర్తి రూపం

సృష్టి ప్రారంభమైన చైత్రమాస శుక్లపక్షం పాడ్యమి రోజును ఉగాది పండగగా జరుపుకుంటారు "ఉగాది" అనే పదం రెండు పదాల కలయిక."యుగం" (వయస్సు) "ఆది" (ప్రారంభం). ఉగాది అనగానే అందరికి గుర్తుకు వచ్చేది పంచాంగ శ్రవణం, ఉగాధి పచ్చడి. తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఈ పండగ ఎంతో విశిష్టతను సంతరించుకుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకొనే ఉగాధి పండగ రోజున కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు జరిపించుకుని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణాన్ని చేస్తారు. 'క్రోధి' నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి శోధిస్తే

### ఉగాది విశిష్టత:

చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున మహావిష్ణువు ఈ జగత్తును సృష్టించాడని ప్రజల విశ్వాసం. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని చెబుతుంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని పురాణాల వల్ల గోచరిస్తుంది. ఈ రోజు నుంచే వసంత రుతువు కూడా ప్రారంభం అవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందిగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. అలాగే శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ కూడా ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభం అయ్యింది ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం ఆ యుగానికి ఆది ఉగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

### ఉగాది పచ్చడి:

ఉగాది రోజు ముఖ్యమైనది ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంటాయి. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో అనుభవానికి ప్రతీక.

- **బెల్లం- తీపి- ఆనందానికి ప్రతీక**
- **ఉప్పు- జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం**
- **వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలు**
- **చింతపండు- పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు**
- **పచ్చి మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు**
- **కారం- సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు**

### పంచాంగ శ్రవణం

ఉగాది రోజున పంచాంగ శ్రవణం చేసేందుకు గల కారణాలేంటి ? అసలు పంచాంగం అంటే ఏమిటి ? అనే ఆసక్తికరమైన విషయాలను గమనిస్తే, తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఉగాది పండుగతోనే కొత్త ఏడాది ప్రారంభమవుతుంది. ఈ ఏడాదిని శ్రీ 'క్రోధి'నామ సంవత్సరంగా పరిగణిస్తాం. ఉగాది అంటేనే పచ్చడి, పంచాంగ శ్రవణం గుర్తుకొస్తాయి. ఈ పవిత్రమైన రోజున పంచాంగం వినడం ఆనవాయితీ. ఈ రోజున ప్రజలు తమ భవిష్యత్తుకు సంబంధించి ఆదాయం, వ్యయం, రాజపూజ్యం, అవమానాల గురించి తెలుసుకోవవాలనే ఉత్సాహం చూపుతారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగను జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈసారి ఏప్రిల్ 9వ తేదీన మంగళవారం నాడు ఉగాది పండుగ వచ్చింది. ఈ సారి తెలుగు ఏడాది శ్రీ 'క్రోధి'నామ సంవత్సరంగా ప్రారంభం కాబోతుంది. ఉగాది పండుగ రోజున దేవాలయాల్లో లేదా ఏదైనా ఆధ్యాత్మిక ప్రాంతాల్లో పండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ సమయంలో వచ్చే సంవత్సరం వరకు తమ రాశి ఫలాలు, గ్రహాల స్థితులు ఎలా ఉన్నాయి, ఏమైనా దోషాలుంటే నివారణలు తెలుసుకుంటారు. తెలుగు పంచాంగ శ్రవణంలో భాగంగా పంచ అంగాలైన తిథి, నక్షత్రం, వారం, యోగం, కరణం వంటి వాటిని పక్కాగా లెక్కిస్తారు. వీటి ఆధారంగానే భవిష్యత్తులో జరగబోయే విషయాలను ఊహించి చెబుతారు. ఇందులో తిథి ఆదాయాన్ని, వారం ఆయువును, నక్షత్రం పాపప్రక్షాళనను, యోగం వ్యాధి నివారణలను, కరణం పవిత్ర గంగానదిలో స్నానం చేసినంత పుణ్యఫలాన్ని అందిస్తుందని చాలా మంది నమ్ముతారు. వీటితో పాటు కొత్త ఏడాదిలో ఎంతమేరకు వర్షం కురుస్తుంది. పంట పొలాల పరిస్థితులు, ఏరువాక కార్యక్రమం ఎలా ఉంటుందనే వివరాలతో రైతులకు భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకునే అవకాశం ఉంటుంది. ఇక పంచాంగంలో రెండు రకాలుంటాయి. అందులో ఒకటి దృక్. రెండోది వాక్. వీటిలో ఖగోళ వస్తువులకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను నిర్ణయించేటప్పుడు దృక్ పంచాంగాన్ని, జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, గ్రహాల స్థానాల మార్పులను నిర్ణయించడానికి వాక్ పంచాంగాన్ని వాడతారు. పురాణాల ప్రకారం, పంచాంగ శ్రవణం అంటే కేవలం భవిష్యత్తు గురించి తెలుసుకోవడం మాత్రమే కాదు, శ్రీ మహా విష్ణువు అయిన కాల పురుషుడిని గురించి తెలుసుకునేందుకు తనను గౌరవించేందుకు పంచాంగ శ్రవణం చేస్తారు. ఆధ్యాత్మిక పరంగా, మన కర్మ ఫలాలను బట్టి మనకు ఫలితాలొస్తాయి. సమయాన్ని, కర్మ ఫలితాలను ఇచ్చే దైవానుగ్రహం పొందడానికి పంచాంగ శ్రవణం అనేది మనకు సహాయపడుతుంది. ఈ పంచాంగం ఉగాది రోజు నుంచి అమల్లోకి రాగా తిరిగి మళ్లీ కొత్త ఏడాది ముందు రోజు వరకు అమల్లో ఉంటుంది. ప్రతి ఒక్కరి జాతకంలో మన కర్మఫలాల గురించి పూర్తి వివరాలు ఉంటాయి. పూజలు, పరిహారాలు, కర్మయోగం, దోషాల ప్రభావాలను తగ్గించుకోవడానికి ఉపయోగపడతాయి. ఒఉగాది పండుగ రోజున సాయంకాలం సమయంలో దేవాలయాల్లో లేదా సత్సంగాలలో పంచాంగ శ్రవణం చేయడం తప్పనిసరి అని చాలా మంది విశ్వసిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, వచ్చే ఏడాది వరకు జరిగే విషయాల గురించి తెలుసుకుంటారు. దీన్ని బట్టి కొత్త ఏడాదిలో తాము తీసుకోవాల్సిన నిర్ణయాలు లేదా చేయాల్సిన పనుల గురించి తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటారు. ప్రతి ఒక్కరి జాతకంలో మన కర్మఫలాల గురించి పూర్తి వివరాలు ఉంటాయి. పూజలు, పరిహారాలు, కర్మయోగం, దోషాల ప్రభావాలను తగ్గించుకోవడానికి ఉపయోగపడతాయి. ఇక ఉగాది వేడుకల పూజలు శుభ ముహూర్తం ప్రకారం జరుగుతాయి. కాబట్టి మనం ఉగాది తిథి ప్రారంభ, ముగింపు సమయాన్ని తెలుసుకుని పండుగ జరుపుకోవాలి.

**- ప్రత్తిపాద తిథి ప్రారంభం: 8 ఏప్రిల్ 2024 రాత్రి 11:50 నుండి**

**- ప్రతిపాద తిథి ముగుస్తుంది: 9 ఏప్రిల్ 2024 రాత్రి 8:30 వరకు.**

ఉగాది సందర్భంగా ప్రజలు కొత్త బట్టలు ధరించి, రుచికరమైన వంటకాలను చేసుకొని ఎంతో ఉత్సాహంగా ఈ రోజును ఆస్వాధిస్తారు. ప్రజలు తమ ఇళ్లను శుభ్రపరిచి, రంగురంగుల ముగ్గులతో అలంకరించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతు ఆలయాల్లో పూజలు చేసి పంచాంగ శ్రవణాన్ని శ్రద్దగా ఆలకిస్తారు.



రవికుమార్ సంతోజు , బడంగ్ పేట్

# ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవనాన్ని నిర్మిస్తాం

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రెస్ క్లబ్ హైదరాబాద్ కు అన్ని హంగులతో అద్భుత భవనాన్ని నిర్మించి ఇస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డిమాట్లాడుతూ నూతన భవన నిర్మాణం కోసం గత ప్రభుత్వానికి జర్నలిస్టులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని తాము ఈ ఏడాది చివరి నాటికే కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. రూ.20 కోట్లు ఖర్చు అయినా సరే పాత్రికేయుల కోసం అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించి ఇస్తామని ఆయన వెల్లడించారు. ప్రజల పక్షాన పని చేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో మహిళల సౌకర్యం కోసం నిర్మిస్తున్న భవనానికి తన స్వచ్ఛంద సంస్థ అయిన ప్రతీక్ ఫౌండేషన్ నుంచి 5 లక్షల నగదు సహాయం అందిస్తానని మంత్రివెల్లడించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శి రవికాంత్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులతో కలిసి క్లబ్ ను పరిశీలించారు. గత దశాబ్ద కాలంగా ప్రెస్ క్లబ్ లో పెండింగ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణం గురించి జర్నలిస్ట్ లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి.. క్లబ్ కార్యవర్గం తో చర్చించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి తో సమావేశం నిర్వహించి జీ ౦4 గా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ ను మంజూరు చేసి అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. మంత్రి గారి స్పందన పట్ల జర్నలిస్ట్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవి కాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, సి వనజ, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరి ప్రసాద్, కోశాధికారి రాజేష్, ఈసీ మెంబర్లు శ్రీనివాస్, వసంత్ కుమార్, బి. గోపరాజు, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్, యూసుఫ్ బాబు, ఆజం ఖాన్ తదితరులు హాజరయ్యారు. ముస్లిం మతగురువు సయ్యద్ షా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## శ్రీశైలం దేవస్థానంలో మూడోవ రోజు

# ఘనంగా ఉగాది మహోత్సవములు

**- నందివాహనసేవ శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం**

**- శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహింపజేయబడుతుంది**

**- ఉగాదిమహోత్సవాలలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది.**





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** ఉగాది మహోత్సవముల సందర్భముగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక్యపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ,మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్ఠానాలు రుద్రహెూమం నిర్వహించబడ్డాయి. అదేవిధంగా ఉదయం అమ్మవారియాగశాలలో చండీహెూమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయబడ్డాయి. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్ఠానములు జరిపించబడుతాయి.

### ప్రభోత్సవం:

ఉగాదిమహోత్సవాలలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది.
రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి, చేమంతి, గులాబి, సుగంధాలు, కనకాంబరాలు మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరుగుతుంది.

### నందివాహన సేవ:

ఈ మహోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలోభాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను నందివాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించబడుతుంది.

నందివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన చేపట్టిన పనులలో విజయం లభిస్తుందని, భోగభాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

### మహాసరస్వతి అలంకారం:

ఉగాది మహోత్సవాలలో చేయబడుతున్న అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాసరస్వతి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. చతుర్భుజాలు కలిగి ఉండి, వీణ, అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విద్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్ధిస్తాయని చెప్పబడుతోంది. గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెటచిందు, కర్ణాటక జాంజ్, కన్నడ జానపదడోలు, నందికోలు సేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

### అగ్నిగుండ ప్రవేశం:

శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహింపజేయబడుతుంది. వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి జరిపే ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.

అగ్నిగుండ ప్రవేశానికి ముందు వీరాచార విన్యాసాలు జరుగనున్నాయి. కర్ణాటకు చెందిన వీరశైవ భక్తులు వీరభద్రవచనాలను పఠిస్తూ, ప్రత్యేక వేషధారణలతో, వివిధవాయిద్యాల నడుమ విన్యాసాలు చేయనున్నారు. వీరిని పురవంతులు అని పిలుస్తారు

## కాంగ్రెస్ కార్యకర్తకు అండగా నిలిచిన

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**- కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల**

**చూసుకునే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రాణాపాయంలో ఉన్న ఓ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచాడు. సెప్టెంబర్ 17 వ తేదీన శ్రీమతి సోనియాగాంధీ పాల్గొన్న తుక్కుగూడ సభకు వచ్చిన సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన కొమ్ము భిక్షం సభ అనంతరం సూర్యాపేటకు వెళ్తూ ఎల్.బీ.నగర్ హెచ్.డీ.ఎఫ్.సీ బ్యాంకు వద్ద భోజనం కోసం రోడ్డు దాటుతుండగా మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పల్సర్ బైక్ తో వచ్చి ఢీకొట్టడంతో భిక్షం తలకు తీవ్రమైన గాయం అవడంతో పాటు ఎడమ చెవి పూర్తిగా తెగిపోయింది. పార్టీ కార్యకర్తలు భిక్షంను ఎల్.బీ.నగర్ వద్ద ఉన్న కామినేని హాస్పిటల్ చేర్చారు. అయితే కొమ్ము భిక్షం తలకు తీవ్రమైన గాయం కావడంతో పలుమార్లు శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇప్పటికే మూడు సర్జరీలు జరగగా ఇప్పుడు మరోసారి సర్జరీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కొమ్ము భిక్షం పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇవ్వాల ఉదయం కామినేని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి సాయంత్రం కల్లా మంజూరీ ఆర్డర్ ను పంపిస్తానని భరోసా ఇచ్చారు. అంతేకాదు తన వ్యక్తిగత సిబ్బందిని హాస్పిటల్ కు పంపించి సర్జరీని పర్యవేక్షించారు. మంత్రి భరోసాతో సర్జరీ చేసిన డాక్టర్లు భిక్షం క్షేమంగా ఉన్నట్టు మంత్రికి సమాచారం అందించారు. మరోవైపు ఉదయం నుంచి సీఎంఓ అధికారులతో సంప్రదింపులు జరిపిన మంత్రి అత్యవసర పరిస్థితిని అధికారులకు వివరించి ప్రత్యేక అనుమతులతో రూ. 3.25 లక్షల రూపాయల మంజూరీ ఆర్డర్ ను భిక్షం కొడుకు శ్రీకాంత్ కు అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందన పట్ల భిక్షం కుటుంబ సభ్యులు, సూర్యాపేట కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టం ఉందని కబురు పంపింతే చాలు మా కష్టాల్లో అండగా ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రుణం తీర్చుకోలేనిదని.. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని భిక్షం కొడుకు శ్రీకాంత్ మీడియాతో తెలిపారు. స్వయంగా మంత్రి తనకు ఫోన్ చేసి తన తండ్రి యోగక్షేమాలను తెలుసుకోవడం జీవితంలో మరిచిపోలేనిదని శ్రీకాంత్ అన్నారు.

# బస్తర్‌ల మోడీ భారీ సమావేశం

**రాయ్ పూర్** మావోయిస్టుల కంచుకోట బస్తరలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రధాని నరేంద్ర మోదీ. చత్తీస్‌గడ్‌లో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు మోదీ. తాను అవినీతిపై యుద్ధం ప్రకటిస్తే విపక్షాలు మోదీ గ్యారంటీలపై విషం చిమ్ముతున్నాయని మండిపడ్డారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అవినీతిని అంతం చేస్తానని అన్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన విజయ్ సంకల్ప్ శంఖనాద్ మహారాలీలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. పేదల గురించి కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పేదల హక్కులను లాక్కున్నారని ఆరోపించారు. పేదలకు హక్కులు కల్పించి సగౌర్వంగా జీవించేలా చేశామన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం మరోసారి మోదీ సర్కార్ అంటున్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి నేను అండగా ఉంటానని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు..బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ఒక్కొక్కటిగా పథకాలు తీసుకువచ్చి వారి హక్కులను కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి ఫలితంగానే దేశంలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారన్నారు. పేదవారి ప్రతి ఆందోళనను తొలగించే వరకు విశ్రమించనని నిర్ణయించుకున్నానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభించామన్నారు. ఆయుష్మాన్ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు.దశాబ్దాల తర్వాత దేశం సుస్థిరమైన, బలమైన బీజేపీ ప్రభుత్వాన్ని చూసిందని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. స్వాతంత్ర్యానంతరం పేదల అవసరాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలుగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ పేదల గురించి పట్టించుకోలేదు, వారి సమస్యలను అర్థం చేసుకోలేదు. కాంగ్రెస్ కుటుంబంలోని ధనవంతులకు ద్రవ్యోల్బణం అంటే అర్థం కాలేదన్నార ప్రధాని మోదీ.పేదలకు ఉచితంగా రేషన్, వ్యాక్సిన్ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. కరోనా కాలాన్ని ప్రస్తావిస్తూ, ప్రధాని మాట్లాడుతూ, కరోనా సమయంలో ప్రజలు భారతదేశం ఎలా మనుగడ సాగిస్తుందని చెప్పేవారు? కాంగ్రెస్ హయాంలో దేశంలో వ్యాక్సిన్ రావడానికి దశాబ్దాలు పట్టేది. భారత దేశంలోని ప్రతి పేదవాడికి అండగా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. పేదలకు ఉచితంగా వ్యాక్సిన్, ఉచితంగా రేషన్ ఇచ్చామని గుర్తు చేశారు.2014కి ముందు లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి వస్తే, అదీ గ్రామాలకు 15 పైసలు మాత్రమే వచ్చేవి. మిగిలిన 85 పైసలను కాంగ్రెస్ వారే కొల్లగొట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ దోచుకునే ఈ వ్యవస్థను ఆపానని స్పష్టం చేశారు మోదీ. అవినీతిపరుల నల్లధనాన్ని అడ్డుకున్నానని, . బీజేపీ ప్రభుత్వం తన పదేళ్లలో రూ.34 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపించినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

# 3 నెలల పాటు వరంగల్,

# కరీంనగర్ రోడ్డు బంద్

**వరంగల్ :** వరదలకు ప్రధాన కారణమైన నయీంనగర్ నాలా విస్తరణ, బ్రిడ్జి పునః నిర్మాణ పనులు షురూ అయ్యాయి. బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల కరీంనగర్ ? వరంగల్ మధ్య ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మూడు నెలల పాటు వాహనాలు దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్ళాలని సూచిస్తున్నారు.ప్రస్తుత వాహనాల సంఖ్య క్రమంగా పెరిగింది. గతంలో కట్టిన బ్రిడ్జి రాకపోకలకు సరిపోని పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతేగాక ప్రతి వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ముంపునకు గురవుతోంది. దీంతోనే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నయీంనగర్ వద్ద రూ.8.5 కోట్లతో పాత బ్రిడ్జి కూల్చివేసి కొత్తగా నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఇటీవలె మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. జూన్ నెలలో వచ్చే వర్షాకాలం దృష్ట్యా.. ఆలోగానే కొత్త బ్రిడ్జి పనులు పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేశారు.వరంగల్ నుండి కరీంనగర్ వెళ్ళాలంటే హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్, నయీంనగర్, కేయూ జంక్షన్ మీదుగా వెళ్ళాలి. ప్రస్తుతం నయీంనగర్ బ్రిడ్జి పునః నిర్మాణ పనులు జరుగున్నాయి. బ్రిడ్జి కూల్చివేత సందర్భంగా ఈ రహదారి మొత్తం మూసివేశారు అధికారులు. మూడు నెలల పాటు ఈ ప్రధాన రహదారి మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు నెలలు వాహనాల దారి మళ్లింపు ఉంటుందని వెల్లడించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనదారులు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు కేయూ జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ఆటోనగర్, మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. కరీంనగర్ నుండి వచ్చే ఖీఅ బస్సులు కేయూ జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ములుగు రోడ్డు జంక్షన్, అమృత జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా బస్టాండ్‌కు చేరుకునేలా రూట్ మ్యాప్ ప్రకటించారు ట్రాఫిక్ సిబ్బంది.ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్ వైపు వెళ్లవలసిన భారీ వాహనాలు ఉరుసుగుట్ట, కడిపికొండ, మడికొండ, ౯ఖీఖీ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. వరంగల్, నర్సంపేట వైపు నుండి కరీంనగర్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు ఓఉఓ సర్కిల్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదుగా వెళ్లాలని అధికారులు తెలిపారు. హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్ళు ఖీఅ బస్సులు హన్మకొండ చౌరస్తా, అమృత జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయూ జంక్షన్ మీదుగా వెళ్లేలా ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నారు.వచ్చే వర్షాకాలం వరకు ఓరుగల్లు ప్రజలకు పూర్తిగా వరద ముప్పు నుండి విముక్తి కల్పించే లక్ష్యంతో పనులు చేపట్టారు అధికారులు. అభివృద్ధి పనులు జరుగుతున్న కారణంగా ప్రజలు సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ఉన్నతాదికారలు కోరారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

# అభివృద్ధి చేస్తా

## మాజీ మంత్రి పొంగూరు నారాయణ

- సేవ చేసిన వాళ్లని ప్రజలు ఎప్పటికి మరచిపోరు
- ఏ ఇంటికెళ్లినా నన్ను చిరునవ్వుతో స్వాగతిస్తున్నారు
- నేను చేసిన అభివృద్ధిని నాకే గుర్తు చేస్తున్నారు
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై ప్రజల్లో అవగాహన పెరిగింది
- వాళ్లే చెబుతున్నారుమీరు రాగానే ఆ ప్రాజెక్ట్ ని పూర్తి చేయండని
- నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిలను గెలిపించండి
- నెల్లూరు నగరాన్ని నెం.1 స్మార్ట్ సిటీగా మారుస్తాం
- 11వ డివిజన్‌లో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారం
- నారాయణకి ఘన స్వాగతం పలికిన డివిజన్ ప్రజలు





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** నీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు అండగా ఉంటానని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.నెల్లూరు నగరం 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, ఆంజనేయస్వామి వారి విగ్రహం తదితర ప్రాంతాల్లోమాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అడుగుడునా పూల వర్షం కురిపిస్తూఅపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై డివిజన్‌లో పర్యటిస్తూప్రజలకు అభివాదం చేస్తూరానున్న ఎన్నికల్లో మీరందరూ సైకిల్ గుర్తుకి ఓటేసినన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్ కెళ్లినా మమ్మల్ని ప్రజలు చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సేవ చేసిన వాళ్లని ప్రజలు మరచిపోరు అనేది ఇదే నిదర్శనమని చెప్పారు. 2014లో ఈ డివిజన్‌కి వచ్చినప్పుడు ఎన్టీఆర్ నగర్ పార్కు అధ్వానంగా ఉండిందని చెప్పారు. నేను మంత్రిగా సమయంలో ఆ పార్కుని అధికారులతో మాట్లాడి అద్భుతంగా తీర్చిదిద్దానని గుర్తు చేశారు. ఒక్క పార్క్ కి టెండర్లు పూర్తయిన వెంటనేఅధికారులకి 60 రోజులు టైం ఇచ్చి పూర్తి చేయాలని చెప్పానన్నారు. దీంతోనెల్లూరు నగరంలో ఎన్నో పార్కులని అద్భుతంగా తీర్చిదిద్దానని చెప్పారు. నేను చంద్రబాబుతో మాట్లాడి నిధులు తెప్పించుకొనిఅధికారులతో మాట్లాడడం నా బాధ్యత అయితేఆయా డివిజన్ల కార్పొరేటర్లు దగ్గరుండి పార్కులన్నింటిని పూర్తి చేయించుకున్నారన్నారు. ఈ రోజు ఆ పార్కు చుట్టూ ఉన్న అన్నీ వీధుల్లో తిరిగానని...వాళ్ల ఆనందానికి హద్దులేవన్నారు. ఆ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పైపులైన్ లాగేసిమాకు దోమల సమస్య నుంచి విముక్తి కల్పించండని ప్రజలే నాకు చెబుతుండడం నిజంగా చాలా ఆనందంగా ఉందన్నారు. దోమలు పోవాలంటే ఏం చేయాలో ప్రజలే నాకు చెబుతుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలందరూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లిదోమలు నిర్మూలనకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక్కటే పరిష్కారమని అవగాహన కల్పించారన్నారు. నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతోరూ. 550 కోట్లతో ఆ ప్రాజెక్టును తీసుకువచ్చానని తెలిపారు. ఆ సొమ్మంతా ప్రజలదేనన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి అనేక రకాలుగా ట్యాక్స్ లు వస్తాయన్నారు. నెల్లూరు ప్రజలకి మంచినీరు అందించాలన్న ఉద్దేశంతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ ప్రాజెక్టును తీసుకువచ్చామన్నారు. అది దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వంలో ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్న ఉద్దేశంతో 43వేల టిడ్కో గృహాలను హై క్వాలిటీ టెక్నాలజీతో నిర్మించామన్నారు. వాటిని ఈ ప్రభుత్వం ప్రజలకి ఇవ్వకుండా సర్వనాశనం చేశాయని మండిపడ్డారు. ఆ ఇల్లులు కాని లబ్ధిదారులకి ఇచ్చేసి ఉంటే ఈ రోజు ప్రతీ పేదకుటుంబం ఎంతో సంతోషంగా ఉండేదన్నారు. 90 శాతం పూర్తయిన పనులని కూడా ఈ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని విమర్శించారు. నిరుపేదలకి రూ. 5లకే కడుపు నిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను టీడీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. వాటిని కూడా జగన్ ప్రభుత్వం మూసేసి నిరుపేదల కడుపు కొట్టిందన్నారు. బారాషహీద్ దర్గా, షాదీమంజిల్, స్వర్ణాల చెరువు నెక్లెస్ రోడ్డు ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలను ప్రజలు నన్ను అడగలేదనినేను పుట్టి పెరిగిన గడ్డ అని నేనే చేశానన్నారు. ఇవన్నీ వంద శాతం పూర్తవ్వాలంటేమళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామనిప్రజలందరూ సైకిల్ కి గుర్తుకి ఓటేసిగెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చినెల్లూరు నగరాన్ని నెం. 1 స్మార్ట్ సిటీ చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తేదేపా బిజేపి జేనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి చర్యలు

**- తాగునీటి సమస్య కోసం టోల్ ఫ్రీ 18004254346, హెల్ప్ లైన్ నెంబర్ల 08725299961 సంప్రదించాలి**

**- మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**




**కోరుట్ల :** వేసవి దృష్టా ప్రజల అవసరాల నిమిత్తం పట్టణంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తెలిపారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల నిమిత్తం పట్టణ ప్రజలందరికీ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆదేశాలు జారీ మేరకు కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. తాగునీటి సమస్య కోసం టోల్ ఫ్రీ 18004254346 మరియు హెల్ప్ లైన్ నెంబర్ల 08725299961 ల ద్వారా ఉదయం 6:00 గం" నుండి సాయంత్రం 6:00 గం" ల వరకు పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసినచో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మీ యొక్క తాగునీటి సమస్యలను పరిష్కరిస్తారని కమిషనర్ తెలిపారు...

## పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపికి భారీదెబ్బ



**పుట్టపర్తి :08 :** పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు నింపాలనే వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజలకు చెబుతున్న మాటలు ఒట్టి భూటకమని పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డి లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన దుర్మార్గుడు వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. ఆమడగూరు మండల కేంద్రంలోనీ చౌడేశ్వరి కళ్యాణ మండపం లో నిర్వహించిన జయహో బిసి సమావేశంలో వారు ఈ సందర్భంగా మాట్లాడారు. అంతకు ముందు మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీలో గా పుర వీధుల్లో తిరుగుతూ టీడీపీ సింబల్ విక్టరీ చూపిస్తూ ప్రజలకు అభివాదం చేశారు.పుట్టపర్తి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి ప్రజలు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల వారికి స్వాగతం పలికి యువతీ యువకులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. పుర వీధుల్లో పూల వర్షం కురవడంతో పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నుంచి 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు వారికి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర,పల్లే కృష్ణ కిషోర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పేదల సంక్షేమం కోసం మంజూరైన పించన్ల డబ్బులు కూడా జగన్ రెడ్డి స్వంతానికి వాడేసి ఖజానా ఖాళీ చెసారని ఇలాంటి ఘనుడు ముఖ్యమంత్రి ఏపీ కి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలకు మేలు చేసే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే బాగుంటుందని అన్నారు.అందుకే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడిఅభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని ,హిందూపురం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పార్థసారథినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.2019 ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న 193 చెరువులకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే మళ్ళీ ఓట్లు అడుగుతామని చెప్పిన వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కి చెరువులు నింపాలని ఆలోచన ఇప్పుడు వచ్చిందని ,ఓట్లు కోసం డ్రామా అడే వైసీపీ ఎమ్మెల్యే ఈ ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు.వైసీపీ ఎమ్మెల్యే చేతకానితనంతోనే 193 చెరువులకు హంద్రీనీవా నీళ్లు తీసుకరాలేక పోయారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ చెరువులకు హంద్రీ నీవా జలాలు తీసుకురావడానికి డి పి అర్ ప్రాజెక్టు కు రూ.3.40 కోట్లు బడ్జెట్ విడుదల చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు.ప్రజలను పట్టి పీడించిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మళ్ళీ పుట్టపర్తి నియోజకవర్గంలో గెలిపించుకుంటే ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న దురదృష్టకరమని అన్నారు.ఈ ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరారు.

## సాగునీరు ,పరిశ్రమలు , ఏర్పాటే లక్ష్యం

**- టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సిందూర రెడ్డి**

**పుట్టపర్తి** నియోజకవర్గ అభివృద్ధికి సాగునీరు ,త్రాగునీరు పరిశ్రమలు ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాను ఎక్కడ పర్యటించినా ప్రజల నుంచి టీడీపీకి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్ళినా వారి బిడ్డగా , నన్ను ఆశీర్వదించి కుటుంబ సభ్యురాలిగా ఆదరిస్తున్నారని అన్నారు. ప్రజల్లో మామ పల్లె రఘునాథ్ రెడ్డి పై ఉన్న అభిమానం, మమకారమే దీనికి కారణం అన్నారు.నియోజకవర్గంలో సుమారు 27 ఏళ్లుగా మామ నాకు తండ్రిలా భావించే పల్లె రఘునాథ్ రెడ్డి గారు ఈ పుట్టపర్తి ప్రాంత ప్రజలకు అందించిన సేవలే నా విజయానికి ఎంతో తోడ్పాటు ఇస్తాయని ఆమె తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పుట్టపర్తి నియోజకవర్గంలో కియా లాంటి అనుబంధ పరిశ్రమలు ,మహిళలకు ఉపాధి రంగ పరిశ్రమలు, నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీ పరిశ్రమ, 193 చెరువులకు హంద్రీనీవా నీళ్లు తీసుకురావడమే తొలి ప్రాధాన్యత ఇస్తానని ఆమె పేర్కొన్నారు.

## మాల్దీవ్స్ మంత్రి, షియున సోషల్ భారత్‌కు క్షమాపణలు



**న్యూ ఢిల్లీ :** సస్పెండయిన మాల్దీవ్స్ మంత్రి మరియం షియున సోషల్ మీడియాలో క్షమాపణలు తెలిపారు. భారత త్రివర్ణ పతాకాన్ని కించపరిచే ఇమేజ్ ను ఆమె ఇదివరలో షేర్ చేశారు. అది ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఆ పోస్ట్ నుతర్వాత డిలీట్ చేశారు. మాల్దీవుల్లో ప్రతిపక్షం దీనిపై రచ్చరచ్చ చేసింది. అక్కడ జాతీయ పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్నాయి.మరియ షియును మాల్దీవ్స్ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు అధికార పార్టీకి చెందినవ్యక్తి. ఆమె సోషల్ మీడియా నుంచి తన పోస్ట్ ను తొలగించడమే కాకుండా ఇప్పుడు ప్రజలన మద్దతును కోరుతున్నారు. 'ఎండిపి మద్దతును కోల్పోతోంది.మాల్దీవ్స్ ప్రజలు కూడా ఆ

## ఐపీసీ పార్టీ మల్కాజిరి ఎంపీ అభ్యర్థిగా ఉదయలక్ష్మి

**- ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కె.బి.శ్రీధర్**




**హైదరాబాద్ :** ఐపిసి పార్టీ మల్కాజిరి ఎంపి అభ్యర్థిగా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, వికలాంగ్ జంగ్ విభాగం జాతీయ అధ్యక్షురాలు శివలంక నాగ ఉదయలక్ష్మిని బరిలో నిలువుతున్నట్లు ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కెబి. శ్రీధర్ ప్రకటించారు. ఆబిడ్స్ లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ.. మాతృప్రేమతో పరిపాలన తమ పార్టీ లక్ష్యం అన్నారు. ఉదయలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలనిఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.. అనంతరం ఉదయలక్ష్మి మాట్లాడుతూ.. భారత రాజకీయ పార్టీ చరిత్రలో ఏ పార్టీ కూడా దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు. దివ్యాంగులకు కేవలం పెన్షన్లు మాత్రమే ఇస్తేసరిపోదు అన్నారు. తనను గెలిపిస్తే అత్యంత సామాజిక బలహీన వర్గమైన దివ్యాంగులను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామన్నారు. వికలాంగులం ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతాం అన్నారు. ఈ సమావేశంలోపార్టీ నాయకులు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ రావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నేమాని భాస్కర్ నేత, యాదవ్, ఆఫీస్ ఇంచర్గే కొండల్ రావు, పిఅర్ఓ సరిత, నవీనరాణి, ఆవుల అల్లాజీ నాగభూషణంపాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఈ.సి పృథ్వీ రాజు

**సి. బెలగల్** సి. బెలగల్ మండలం పోలకల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం



పనులను ఈ.సి పృథ్వీ రాజు తనిఖీ చేశారు.గ్రామంలో శిరిషగ్రూప్, భాగ్యలక్ష్మి గ్రూప్,సరోజ గ్రూపుల దగ్గర జరుగుతున్న పనులను తనిఖీ చేసి హాజరు వేశారు.అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు ఎక్కువ ఉండటం వల్ల ఉదయం 6 గంటలు వచ్చి 10 గంటకు పని చేయాలని,అలాగే పొలం వున్న ప్రతి రైతులు తమ పొలాలలో ఇంకుడు గుంతలు తవ్వుకోవలన్నరు.దీని వలన పంటపొలాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు.అనంతరం పనికి వచ్చే ప్రతి కూలి సరైన కొలతలతో పని చేస్తే రోజుకు 300 రూపాయలు చొప్పున కూలీ చెల్లిస్తామని తెలిపారు.ఈ.సి పృథ్వీ రాజు వెంట సీనియర్ మేటిలు సతీష్, ఇసాకు మహేష్,ఎర్రన్న ,రవిరాజు వున్నారు.

## వాలంటీర్ల రాజీనామా

**- మండల కేంద్రమైన తుగ్గలిలో 18 మంది, గిరిగెట్ల గ్రామపంచాయతీ నందు ఐదు మంది వాలంటీర్లు రాజీనామా**



**తుగ్గలి** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామ వాలంటీర్లు ఎలక్షన్ల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో గ్రామ వాలంటీర్లు రాజీనామాలను చేస్తున్నారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి గ్రామపంచాయతీకి చెందిన 18 మంది గ్రామ వాలంటీర్లు,గిరిగెట్ల గ్రామపంచాయతీకు చెందిన 5 మంది గ్రామ వాలంటీర్లు గ్రామ వాలెంటరి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విజయలక్ష్మి కు రాజీనామా పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా రాజీనామా చేసిన పలువురు గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ నేరుగా లబ్ధిదారులకు అందించేవారమని వారు తెలియజేశారు.కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులలో కూడా ప్రజలకు ప్రభుత్వ పథకాలతో పాటు,కూరగాయలు తదితర సేవలను అందించామని వారు తెలియజేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకూడదని ఆదేశాలు జారీ కావడంతో గ్రామ వాలంటీర్లు అందరూ మూకుమ్మడిగా నిర్ణయం తీసుకొని రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేసినట్లు వారు తెలియజేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు గ్రామ సచివాలయ మరియు గ్రామ వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించడం కొరకు,జగనన్న సైనికుల్లా పనిచేయడం కొరకు రాజీనామా చేసినట్లు వారు తెలియజేశారు.వాలంటీర్ల పదవికి రాజీనామా చేయడంతో తమకు ఎలాంటి నియమ నిబంధనలు ఉండవని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొంటామని వారు తెలియజేశారు.త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ను ముఖ్యమంత్రి గా,పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి ను ఎమ్మెల్యేగా మరో మారు గెలిపించుకుంటామని గ్రామ వాలంటీర్లు ధీమా వ్యక్తం చేశారు.

## మోసగించిన కేసులో పోలీస్ కానిస్టేబుల్ రామయ్య సస్పెండ్



**బద్వేలు** సొంత ప్రయోజనానికి కారు అద్దెకు తీసుకుని తాకట్టు పెట్టి యజమానిని మోసం చేసిన వ్యవహారంలో పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వై. రామయ్య (ఖఅ 856) ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఉత్తర్వులు జారీ చేశారు. పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న రామయ్య బద్వేలుకు చెందిన కారు యజమాని వద్ద టయోట ఇతియోస్ కారు అద్దె కు తీసుకొని, యజమాని కారు కోసం రోజూ అడుగుతున్న నేపథ్యంలో ఈ రోజు, రేపు అంటూ కట్టు కథలు చెప్పి కారు యజమానిని మోసం చేశాడు. తనకు కారు ఇవ్వకపోవడం పై యజమాని బద్వేలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. విచారణ లో కానిస్టేబుల్ అద్దె కు తీసుకున్న కారును మరొకరి వద్ద తాకట్టు పెట్టినట్లు తేలింది. కానిస్టేబుల్ వ్యవహారాన్ని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తీవ్రంగా పరిగణించారు. తక్షణం సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల్లో పోలీస్ శాఖ ప్రతిష్ట దెబ్బ తినేలా వ్యవహరించిన కానిస్టేబుల్ పై క్రమశిక్షణ చర్యలతో పాటు కారు యజమాని ఫిర్యాదు పై బద్వేలు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం.134/2024 గా కేసు నమోదు చేసి విచారణ కు ఆదేశించారు.

## కలపర్రు టోల్‌గేట్ వద్ద భారీగా బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం



**పెదపాడు :** ఏలూరు జిల్లాలో భారీగా బంగారం, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా ఓ కారులో 50 కేజీలకు పైగా ఆభరణాలను గుర్తించారు..వీటిలో సుమారు 22 కేజీల బంగారం, 31 కేజీల వెండి ఉన్నాయి.పెదవేగి సీఐ శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ విజయవాడ నుంచి భీమవరానికి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వాటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేశామన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హనుమాన్ జంక్షన్ నుంచి వాహనంలో తరలిస్తున్న రూ.15లక్షల నగదును సీజ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును పీఎస్‌కు తరలించినట్లు తెలిపారు..

## నిరుపేద ముస్లిం సోదరీమణులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**భువనగిరి** భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్లో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం సోదరీమణులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మునుగోడు ఎమ్మెల్యే, భువనగరి పార్లమెంట్ ఇంచార్జ్ , కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, , భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిత్యవసర సరుకులు పంపిణీ చేసారం..కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..యువకుడు అంచలంచలుగా ఎదిగి గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఏళ్లుగా ఔజఅ యూత్ కాంగ్రెస్ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న, యువకుడు పోరాట శీలి నిత్య కృషివలుడు మృదుస్వభావి , తను చేసిన సేవ కార్యక్రమాలను చూసి అధిష్టానం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించింది, అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ హర్షిస్తున్నాను, ఈరోజు యువకునికి టికెట్ ఇచ్చింది, మనఅందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకోవాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది, తెలంగాణ ఇచ్చిన తర్వాత ఇప్పుడు అధికారంలోకి వచ్చాము పేదలకు న్యాయం చేయాలి అనే లక్ష్యంతో 6 గ్యారెంటీ ల స్కీంతో పేదల కోసం రైతుల కోసం యువకుల కోసం మహిళల కోసం స్కీములు విడతలవారీగా అమలు చేస్తూ వస్తుంది, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరూ కూడా యువకుడు మన చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మి అందర్నీ అభ్యర్థిస్తున్నాను, నా అభిమానులందరికీ భువనగిరి పార్లమెంట్ ప్రజానీకానికి, కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని కోరుతున్న..భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఒక సామాన్యుడు అయినటువంటి నేను యువజన కాంగ్రెస్ నుంచి ఈరోజు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నుకోవడం అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఒక కార్యకర్తగా నాకు అవకాశం ఇచ్చినటువంటి పరిస్థితి ,అలాగే ఈ పార్లమెంటుకు సంబంధించినటువంటి నాయకులు కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదంతో మిగతా ఎమ్మెల్యేలు అందరి ఆశీర్వాదంతో ఈ నిర్ణయం తీసుకుంది,మున్న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో బూతు స్థాయి నుండి కార్యకర్తల నాయకులు వరకు పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించారు, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తన్ని తరిమి కొట్టడం జరిగింది. రెండు లక్షల 50 వేల మెజార్టీతో ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం జరిగింది మళ్లీ ఒక్కోసారి పార్లమెంట్ ఎన్నికలలో అదే ఉత్సాహంతో అదే విధానాలతో పనిచేసి తెలంగాణ లోనే అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలిపించుకొని ఢిల్లీకి పంపించవలసిన అవసరం ఉంది. సోనియా గాంధీ గారు 2014లో తెలంగాణ రాష్ట్రనీ ఇచ్చారు ఏదైతే బంగారు తెలంగాణ నీళ్లు, నిధులు ,నియామకాలు తెచ్చుకున్నాము,కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు తుంగలో తొక్కింది, ఈ 100 రోజుల్లో మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ,మంత్రులు ,ఎమ్మెల్యేలు అందరూ కూడా ఇచ్చిన గ్యారెంటీలను వీలైనంతవరకు అమలు చేస్తున్నారు, కొని పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి, ఈ వంద రోజుల్లో ఏదో కరువు వచ్చినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ప్రజలన్నీ గమనిస్తున్నారు అని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన తర్వాత ఇక్కడున్న శాసనసభ్యులు ప్రభుత్వం ఒకే ఒక లక్ష్యంతో మేమందరం పనిచేస్తుంది తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కల నెరవేర్చాలి అందరి జీవితాల్లో వెలుగు నింపాలి ,భువనగిరి పార్లమెంట్ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారని కోరుతున్న అని అన్నారు..

ప్రజాప్రశ్న



# కేసీఆర్‌కు "కరెంట్ షాక్" తప్పదా.?

విచారణ కమిటీ చైర్మన్ ప్రకటించారు.

## అనుమానం వస్తే విచారణ..

ఇక విద్యుత్ కొనుగోలు ఒప్పందం, విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి సంబంధించిన టెండర్లు, పనుల అప్పగింతతో సంబంధం ఉందని కమిషన్ భావిస్తే మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులను కూడా విచారణకు పిలుస్తామని జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. మొదట రిక్వెస్ట్ లెటర్స్ రాస్తామని, వాటికి స్పందించకుంటే సమన్లు పంపుతామని స్పష్టం చేశారు. ఇక మూడు విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన ఫైళ్లను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## అనేక నిర్ణయాలపై విచారణ..

గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలపై ఇప్పటికే అనేక రకాల విచారణలు జరుగుతున్నాయి. సచివాలయం నిర్మాణంలో అక్రమాలు వంటివి పక్కన భారీ స్కాములపైనే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టారు. కాళేశ్వరం విద్యుత్ ఒప్పందాలు అలాంటి కోవలోకే వస్తాయి. డబ్బులతో సంబంధం లేకపోయినా ఫోన్ ట్యాపింగ్ అత్యంత కీలకంగా మారింది. ఆ కేసు కూడా కేసీఆర్, కేటీఆర్ మెడకు చుట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# మోదీపై ఈసీకి ఫిర్యాదు

సోమవారం కాంగ్రెస్ నేతల బృందం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిందని, ఆరు ఫిర్యాదులు చేశామని, అందులో రెండు ఫిర్యాదులు ప్రధాని మోదీపై ఉన్నాయని వెల్లడించారు. ఎన్నికల సంఘం తాను స్వతంత్ర సంస్థనని చాటుకోవాల్సిన సమయం వచ్చిందని, అన్ని పార్టీలు సమానమే అని చాటి చెప్పాల్సిన తరుణం ఇదేనని జైరాం రమేశ్ ట్వీట్ చేశారు. ఈసీ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి, ఈ అంశంలో చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామని తెలిపారు.కాగా, ప్రధాని మోదీ వ్యాఖ్యల పట్ల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా స్పందించారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో 180 సీట్లు కూడా రావన్న భయంతోనే బీజేపీ నేతలు హిందూ-ముస్లిం అస్త్రాన్ని బయటికి తీసుకువస్తున్నారని ఖర్గే విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి నానాటికీ దిగజారుతోందనడానికి మోదీ వ్యాఖ్యలే నిదర్శనమని, ఆర్ఎస్ఎస్ తన పాత మిత్రుడైన ముస్లిం లీగ్ ను గుర్తు చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆశయాలకు ప్రతిబింబం తమ న్యాయ్ పత్ర్ మేనిఫెస్టో అని ఖర్గే స్పష్టం చేశారు. మోదీ పదేళ్ల అన్యాయానికి ఈసారి తెరపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిని తోసిపుచ్చిన కృష్ణా ట్రైబ్యునల్

తోసిపుచ్చింది. ఏప్రిల్ 29లోగా స్టేట్‌మెంట్ సమర్పించాలని ఏపీ సర్కార్ ను ట్రిబ్యునల్ ఆదేశించింది. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు సూచించింది.

ఏపీ వాదనపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. పెండింగ్ కేసులకు ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగానే జల వివాదాలపై ఏపీ కాల యాపన చేస్తుందని తెలంగాణ ప్రభుత్వం వాదించింది. రెండు రాష్ట్రాలకు సంబంధించి వాదనలు విన్న కృష్ణా ట్రైబ్యునల్ స్టేట్‌మెంట్ సమర్పించడానికి జూన్ వరకూ సమయం ఇవ్వాలన్న ఏపీ వాదనను ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. తదపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది ట్రైబ్యునల్.

# జగన్ పాలనలో వైఎస్సార్ పాలన ఆనవాళ్లు కనిపించవు

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాశ్ కే మళ్లీ ఎంపీ టికెట్ ఇచ్చారని జగన్ పై షర్మిల మండిపడ్డారు. అవినాశ్ మళ్లీ చట్టసభలోకి అడుగు పెట్టకూడదని అన్నారు.

హంతకులకు ఓటు వేయొద్దని చెప్పారు. వైఎస్ బిడ్డనైన తనను గెలిపించాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్న వాళ్లు ఓవైపు హంతకులు మరోవైపు ఉన్నారని ఎవరికి ఓటు వేసి గెలిపిస్తారో ఆలోచించాలని అన్నారు. రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, మెగా డీఎస్సీ ఇస్తామని జగన్ చెప్పారని నాలుగున్నరేళ్లు నిద్రపోయి లేచిన తర్వాత 6 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని షర్మిల ఎద్దేవా చేశారు. సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి ప్రభుత్వమే ఇష్టం వచ్చినట్టు మద్యం విక్రయిస్తోందని విమర్శించారు. కల్తీ మద్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

# సిట్ ఆఫీసు వద్ద కీలక ఫైల్స్ దగ్ధం

చేస్తోంది. ప్రభుత్వం మారుతుందన్న సంకేతాలు బలంగా ఉన్నాయి అందుకే ఇంత వరకూ అధికార పార్టీకి సహకరించిన అధికారులలో టెన్షన్ మొదలైందని టీడీపీ నేతలు కూడా వాదిస్తున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడానికి సృష్టించిన నకిలీ పత్రాలను తగలబెడుతున్న వీడియో బయటకు రావడంతో సీఐడీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా దొరికారని వారు ఆరోపణలు చేస్తున్నారు. సిట్ కార్యాలయం వద్ద ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్మెంట్, హెరిటేజ్ ఫుడ్స్ పత్రాలు దగ్ధం అయినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, సీఐడీ ఉన్నతాధికారి కొల్లి రఘురామిరెడ్డి ఆదేశాలతో ఈ ఫైల్స్ తగలబెట్టినట్లుగా టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

### ఖండించిన సీఐడీ

చంద్రబాబు అక్రమ కేసులకు సంబంధించిన ఫైల్స్ తగలబెట్టారంటూ టీడీపీ చేస్తున్న ప్రచారాన్ని సీఐడీ ఖండించింది. దీనికి సంబంధించి సీఐడీ ఐజీ కొల్లి రఘురామిరెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబుపై ఇన్నర్ రింగ్ రోడ్డు సహా 5 కేసుల్లో ఛార్జ్ షీట్లు దాఖలు చేశామని ప్రతి ఛార్జ్ షీట్‌ను 8 వేల నుంచి 10 వేల కాపీలతో రూపొందించామని వివరించారు. ప్రతి కేసు ఛార్జ్ షీట్ కాపీలను ప్రతి కేసులో ఉన్న నిందితులకు అందించామని చెప్పారు. హెరిటేజ్‌కి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని కోర్టుకి గతంలోనే అందజేశామని హెరిటేజ్ కంపెనీకి చెందిన వ్యక్తుల ఐటీ రిటర్న్ వివరాలు కోర్టుకి అందించినట్లు చెప్పారు. హెరిటేజ్ కంపెనీకి చెందిన వారికి కూడా ఆ డాక్యుమెంట్లు అందించినట్లు సీఐడీ ఓ ప్రకటనలో వివరించింది.

# నన్ను దొంగ దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది

మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్‌లో తన ప్రతిష్ఠను తగ్గించడం కాదని కొడంగల్ ప్రతిష్ఠను దెబ్బతీయడం అని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం అని అన్నారు. "రేపు ఏదైనా తప్పిదం జరిగితే క్రిష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ రాకుండా పోతుంది. కొడంగల్ లో వచ్చే సిమెంటు ఫ్యాక్టరీ, నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం, పాలమూరు - రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా పోవడం లాంటి నష్టాలు ఎన్నో జరుగుతాయని రేవంత్ రెడ్డి అన్నారు.

డీకే అరుణ ఎలాగైనా సరే తనను దెబ్బతీయాలని, తూట్లు పొడిచి తన ఇజ్జత్ తీయాలని చీకట్లో తిరుగుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చేసుకుందామని పిలుపు ఇచ్చారు. పాలమూరు పార్లమెంటు సీటుకు కొడంగల్ నుంచి భారీ మెజారిటీ రావాలని కోరారు. వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే ప్రజల సిపాయిగా ఢిల్లీలో ఉండి పని చేస్తాడని రేవంత్ రెడ్డి అన్నారు.

"రేవంత్ రెడ్డిని ఎందుకు కింద పడేయాలి? మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్, వెటర్నరీ కాలేజీలు తెచ్చుకున్నందుకు కిందపడేయాలా? కరువు ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతానికి నారాయణపేట ఎత్తిపోత పథకంతో ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నందుకు కిందపడేయాలా? సిమెంటు ఫ్యాక్టరీ పెట్టడానికి అనుమతులు తెస్తున్నందుకు కింపడేయాలా? ఎందుకు నన్ను కిందపడేయాలని అనుకుంటున్నారు? ఇప్పుడు మన గౌరవాన్ని దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయి. డీకే అరుణ మంత్రిగా ఉన్నప్పుడు చూశారు. మోదీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. సోనియమ్మ నాయకత్వంలో ఈరోజు రూ.5 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి. కొడంగల్ నుంచి పాలమూరు ఎంపీ అభ్యర్థికి 50 వేల మెజారిటీ ఇచ్చి అందరి కుట్రలు, కుతంత్రాలు తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది" అని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు

సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించినట్లు చెబుతున్నారు.

### గెస్ట్ హౌస్ పదిలమని

ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే ఈ గెస్ట్ హౌస్ మేలని ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో ఆ ఎమ్మెల్సీని దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది.

### ఆ ప్రచారం అవాస్తవం

అయితే, తనకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ స్పష్టం చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నా గురించి గత కొన్ని రోజులుగా మీడియా, సోషల్ మీడియాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవం. ఆ వ్యవహారంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నా గెస్ట్ హౌస్ లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. సోషల్ మీడియాలో వస్తున్నది తప్పు. కుట్ర పూరితంగా నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నాం.' అని నవీన్ రావు పేర్కొన్నారు.

### టెక్నాలజీ అదేనా

అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్సల్టెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది.అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది. ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మార్చి 28న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# మీరు అడగండి, మేము నెరవేరుస్తాం

ఈ మేరకు 'మీరు అడగండి, మేము నెరవేరుస్తాం' అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. మేనిఫెస్టోపై సూచనలను 8341130393 నెంబర్ కు టెక్ట్స్ రూపంలో గానీ, వీడియోల రూపంలో, వాయిస్ మెసేజ్ కానీ, పీడీఎఫ్ లోనైనా పంపించొచ్చని కూటమి నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ఎన్డీయే కూటమి ఎజెండా అని స్పష్టం చేశారు.

### దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు

మరోవైపు, అటు, టీడీపీ - బీజేపీ - జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సత్తెనపల్లిలో ఆయన్ను కలిసిన దివ్యాంగులు తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మ గౌరవానికి ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. టీడీపీ హయాంలో ప్రతి ఏటా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించేలా చేశాం. దివ్యాంగుల కోసం టీడీపీ అమలు చేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తాం.' అని చంద్రబాబు ట్వీట్ లో పేర్కొన్నారు.

# కవితకు ఎదురుదెబ్బ

ఈ మేరకు ఆమె బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు. మార్చి 15న హైదరాబాద్‌లోని నివాసంలో ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అనంతరం మార్చి 16న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆమెను హాజరు పరచగా తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత మరో మూడురోజులు ఇలా మొత్తం 10 రోజులపాటు ఆమెకు ఈడీ కస్టడీ విధించారు. ఈడీ కస్టడీ ముగియటంతో మార్చి 26న మరోసారి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి కావేరి ఆమెకు 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించారు.

ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పును వెలువరించారు. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించింది. అయితే తన కుమారుడికి 11వ తరగతి పరీక్షలున్నాయని తల్లిగా తాను తన కుమారుడి పక్కనే ఉండాల్సిన అవసరం ఉందని, అందుకే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ నెల 4న కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. కుమారుడికి పరీక్షలు ఉన్నందున బెయిల్ మంజూరు చేయాలని కవిత తరపు న్యాయవాది వాదనలు వినిపించగా ప్రస్తుతం కేసు విచారణలో ఉందని ఆమెకు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి తీర్పును నేటికి (ఏప్రిల్ 8) వాయిదా వేశారు. సాధారణ బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేయగా ఆ పిటిషన్‌పై ఈ నెల 20న వాదనలు వింటామని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో తాజాగా తీర్పు వెలువరించిన న్యాయమూర్తి ఆమెకు బెయిల్ నిరాకరించారు. నేటితో కవితకు జ్యూడీషియల్ రిమాండ్ ముగియనుండగా ఆమెను మరోసారి కోర్టులో హాజరు పరచనున్నారు. న్యాయస్థానం కవిత రిమాండ్‌ను పొడగించే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుతం జైలులో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కవిత న్యాయవాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీబీఐ విచారణను రీకాల్ చేయాలని కోరతూ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్‌కో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి న్యాయమూర్తి నిరాకరించారు. పిటిషన్‌పై సీబీఐ తరఫున కూడా వాదనలు విన్న తర్వాతే ఏ ఉత్తర్వులైనా ఇస్తామని స్పష్టంచేశారు.

# గుడ్‌న్యూస్ చెప్పిన హైదరాబాద్ మెట్రో

సేవర్ మెట్రో హాలిడే కార్డ్, మెట్రో స్టూడెంట్ పాస్, సూపర్ పీక్ అవర్ ఆఫర్లు మరో 6 నెలల పాటు కొనసాగుతాయని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

సెలవు రోజుల్లో రూ.59 కే అన్ లిమిటెడ్‌గా ప్రయాణించేందుకు తీసుకువచ్చిన సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డును మళ్లీ తీసుకువస్తున్నట్లు తెలిపింది. ఇక రద్దీ లేని సమయాల్లో టికెట్ ఛార్జీల్లో 10 శాతం రాయితీ ఇచ్చే సూపర్ ఆఫ్ పీక్ అవర్ ఆఫర్ కూడా గతంలో లాగే కొనసాగుతుందని ప్రకటించింది. ఇక మార్చి 31 వ తేదీతో ముగిసిన మెట్రో స్టూడెంట్ పాస్‌ల రాయితీలను కూడా పొడగిస్తున్నట్లు స్పష్టం చేసింది. మార్చి 31 వ తేదీతో ఈ 3 ఆఫర్లు ముగియగా వాటిని పొడిగించే ప్రసక్తి లేదని ఇటీవలె హైదరాబాద్ మెట్రో రైలు కార్పొరేషన్ అధికారులు స్పష్టం చేశారు. అయితే వేసవి కారణంగా నగరవాసులు మెట్రోకు మరింత ప్రాధాన్యం ఇస్తుండగా.. తమ వాహనాలను మెట్రో స్టేషన్ల వద్ద వదిలేసి గమ్యస్థానాలకు చేరుతున్నారు. ఇక ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన 3 కారిడార్లలో నిత్యం సగటున 5 లక్షల మంది నగరవాసులు ప్రయాణిస్తున్నారు. పనిదినాల్లో రద్దీ ఎక్కువగా ఉంటే.. వారాంతాల్లో తక్కువగా ఉంటోందని మెట్రో అధికారులు పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక సమైక్యత కోసం

# అన్నమయ్య కీర్తనలు


- ఆచార్య సర్వోత్తమరావు



**తిరుపతి** ఆనాటి రాజకీయ కాలమాన పరిస్థితుల కారణంగా ప్రజల్లో అడుగంటిన భక్తిభావాన్ని చైతన్య పరిచి ఆధ్యాత్మిక సమైక్యత సాధించేందుకు శ్రీవేంకటేశ్వరస్వామివారిని కేంద్రంగా చేసుకుని అన్నమయ్య సంకీర్తనలు రచించి వ్యాప్తి చేశారని ఎస్వీ యూనివర్శిటి విశ్రాంత ఆచార్యులు సర్వోత్తమరావు పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి ఉత్సవాలు తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య సర్వోత్తమరావు "అన్నమయ్య - ప్రభోదము " అనే అంశంపై ఉపన్యసించారు శ్రీ వేంకటేశ్వరుని నామంతో విశేషాలు, ఉత్సవాలతో భక్తజనానికి వీనులవిందుగా అన్నమయ్య కీర్తనలు రచించినట్లు తెలిపారు. స్వామివారి రూపాన్ని కళ్లకు కట్టేలా అన్నమయ్య సాహిత్యం ఉంటుందన్నారు. అన్నమయ్య సంకీర్తనల్లో సాహిత్యంతో పాటు సంగీతానికి విశేష ప్రాధాన్యం ఉంటుందని వివరించారు.

హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య భూమయ్య "అన్నమయ్య - ఆధ్యాత్మికత " అనే అంశంపై ఉపన్యసించారు యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందని, వారి సంకీర్తనల్లో నవవిధ భక్తి మార్గాలను తెలియజేశారన్నారు. ఈ కీర్తనల్లో వేదాలు, రామాయణ, మహాభారతాలు, ఉపనిషత్తులు, పురాణాల్లోని అంశాలను అన్నమయ్య స్పృశించారని తెలిపారు. అన్నమయ్య బ్రహ్మ స్వరూపమని, ఆయన అనుసరించింది బ్రహ్మమార్గమని తెలియజేశారు. శ్రీవారిపై భక్తి ద్వారా అన్నమయ్య సంపూర్ణ మానవజీవనాన్ని చవిచూశారని తెలిపారు. తిరుపతి చెందిన శ్రీ జిడి నాయుడు "అన్నమయ్య - అలమేలుమంగ శతకం" అనే అంశంపై ఉపన్యసించారు , అన్నమయ్య తన సంకీర్తనల్లో శృంగార, భక్తి, కవితా విశేషాలను గురించి వివరించారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీరామచంద్రమూర్తి కటాక్షం



**తిరుపతి** :తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి. అందులో మేటి కల్పవృక్షం. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని స్వామివారు అధిరోహించారు. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిచారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

# అక్రమ బ్లాస్టింగ్ అరికట్టాలి

**పాణ్యం :** పాణ్యం మండలం తమ్మరాజు పల్లి గ్రామంలో ఈనెల 6వ తేదీనపర్మిషన్ లేకుండా అక్రమంగా బ్లాస్టింగ్ చేయడం వలన తెల్లవారుజామున సుధాకర్ గౌడ్ అనే వ్యక్తి ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇందుకు ముఖ్యమైన కారణం తమ రాజు పల్లెల్లో తరచుగా బోర్ బ్లాస్టింగ్ వలన ఇల్లు కూలిపోవడం జరుగుతుందని సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి కర్నూల్ జిల్లా సహాయ కార్యదర్శి కె. అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిమితిని మించి 200, 300 అడుగులు బోర్ బ్లాస్టింగ్ వేయడం వలన గతంలో కూడా రెండు మూడు మట్టి మిద్దెలు కూలడం జరిగింది ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన వారు పట్టించుకోవడం లేదు సుధాకర్ గౌడ్ ఇల్లు కూలిపోయిన తర్వాత కంప్లైంట్ ఇవ్వడం వలన ఏడవ తేదీ రెవెన్యూ ఆఫీసర్లు తమ రాజు పల్లెకు రావడం జరిగింది. వచ్చిన అధికారులు కంకర మిషన్ల దగ్గర విచారణ చేయకుండా, కంకర మిషన్ ఓనర్లు ప్రక్కన పెట్టి వారుతోలిన మట్టిని అమ్ముకొని బ్రతికే టిప్పర్, హిటాచీలను తీసుకొని వెళ్లారు,తప్ప బోర్ బ్లాస్టింగ్ చేసే వారినివిచారించిన పాపాన పోలేదు. మట్టిని తోలుకొని బ్రతికే వారిని పట్టుకోవడంలో సమస్య పరిష్కారం కాదు. ఈ బోర్ బ్లాస్టింగ్ వలన గ్రామస్తులు గ్రౌండ్ ఫ్లోర్ వాటర్ నీరు త్రాగి చాలామంది రోగాల బారిన పడుతున్నారు. ఈ బోర్ బ్లాస్టింగ్ వలన రైతులు బోర్లు వేసిన ఈ బ్లాస్టింగ్ అదరడానికి లోపల భూగర్భ జలం పొరలు పోయి వాటర్ రావడం లేదు. దీని పర్యావసనం నాలుగు ఐదు ఎకరాలకు పారే నీరు బోర్ బ్లాస్టింగ్ పుణ్యమా అని ఎకరానికి, అర ఎకరానికి బోర్ వేయాల్సిన పరిస్థితి వచ్చింది ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి బోరు బ్లాస్టింగ్ ఆగడాలను అరికట్టాలని కొండను తవ్వి ఎలుకలు పట్టినట్టు మట్టి తోలే వారిని పట్టుకోవడం కాకుండా అక్రమంగా బ్లాస్టింగ్ చేసే వారిపై చర్యలు తీసుకొని బ్లాస్టింగ్ ను అరికట్టాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. లేనియెడల గ్రామస్తులను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుంది ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు చల్ల సురేష్ బాబు, టిడిపి నాయకులు దుబాయ్ శ్రీను సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ టైమ్ సాఫ్ట్ వేర్ అభివృద్ధికి కృషి చేయాలి

**తాడేపల్లిగూడెం** విద్యార్థులు కొత్త కొత్త యాప్ లు, రియల్ టైమ్ సాఫ్ట్ వేర్ అభివృద్ధికి కృషి చేయాలని భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి వో. హైదరాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ జి.అనిల్ కుమార్ సూచించారు.

ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సంస్థలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సహకారంతో మాట్లాబ్ సిములింక్ అనే అంశంపై విద్యార్థులకు సోమవారం వర్కుషాప్ నిర్వహించారు. ముఖ్య అతిథి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ అవసరాల కోసం అత్యాధునిక స్వదేశీ పరిజ్ఞానంతోకూడిన క్షిపణులు, ఆయుధాలు, యుద్ధ వాహనాల రూపకల్పనకు భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. విద్యార్థులు నాణ్యమైన, ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే విభిన్న పరిశోధనలపై దృష్టిసారించాలని వివరించారు.

అనంతరం మాట్లాబ్ సిములింక్ బేసిక్స్, మాట్లాబ్ లో సిములింక్ పనిచేసే విధానం, మాట్లాబ్ లో సిములింక్ మోడల్ ను ఎలా నిర్మించాలి, వాటి ఉపయోగాలు, ప్రాధాన్యత వంటి విషయాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం అనిల్ కుమార్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ కన్వీనర్ గా వ్యహహరించారు. రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డీన్ డాక్టర్ జిఆర్కెశాస్త్రి, విభాగాధిపతి డాక్టర్ బాబూరావు, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# బర్త్‌డే బాయ్ బన్నీ..
# వెల్లువెత్తిన విషెస్

## - పుష్ప-2 నుంచి అల్లు గెటప్ విడుదల




నేడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు అన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలిపారు. ఇప్పటికే టాలీవుడ్ అగ్ర నటుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు బావ అంటూ బన్నికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్‌కు ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు.హ్యాపీ బర్త్ డే బన్నీ.. జాతీయ అవార్డుగ్రహీత, చక్కటి అభినయ కౌశలం కలిగిన కథానాయకుడు అల్లు అర్జున్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్తులో బన్నీ మరిన్ని పురస్కారాలు, విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ పవన్ కళ్యాణ్ తెలిపాడు. నేడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులతో పాటు పలువురు సెలబ్రిటీలు బన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. ఈ సినిమాకు లెక్కల మాస్టార్ సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమా నుంచి నేడు బన్ని బర్త్ డే కానుకగా టీజర్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. గంగమ్మ తల్లి జాతరలో అమ్మవారి గెటప్ లో అల్లు అర్జున్ ఫైట్ సీన్‌తో ఫుల్ యాక్షన్ ప్యాక్ట్‌డ్‌గా సాగింది ఈ టీజర్. సోమవారం అల్లు అర్జున్ పుట్టినరోజు పురస్కరించుకుని చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. 'పుష్ప ది రూల్' టీజర్ విడుదల చేసింది. సినిమాలో కీలకంగా సాగే జాతర సన్నివేశాలతో ఇది సిద్ధమైంది. మాస్ అవతార్‌లో బన్నీ లుక్స్, యాక్షన్ సన్నివేశాలు ఈలలు వేయించేలా ఉన్నాయి. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన చిత్రం 'పుష్ప ది రైజ్'. 2021లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఎర్రచందనం కూలీ నుంచి స్మగ్లింగ్ సిండికేట్‌కు నాయకుడిగా పుష్ప ఎలా ఎదిగాడని మొదటి భాగంలో చూపించారు. మరి, సిండికేట్‌కు లీడర్ అయ్యాక పుష్పకు ఎదురైన సవాళ్లు ఏమిటి? మంగళం శ్రీను, భన్వర్ సింగ్ షెకావత్, దాక్షాయణి నుంచి ఎలాంటి ప్రమాదం పొంచి ఉందనే అంశాలతో 'పుష్ప ది రూల్' సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్నారు.

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తున్న సీక్వెల్ ప్రాజెక్టులో కన్నడ భామ రష్మిక మందన్నామరోసారి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీవల్లిగా డీగ్లామరైజ్డ్ రోల్‌లో కనిపించనుంది . పార్టు 2లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

### అల్లుకు చిరు బ్రదర్శ శుభాకాంక్షలు

నేడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు అన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఇప్పటికే టాలీవుడ్ అగ్ర నటుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు బావ అంటూ బన్నికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్‌కు ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. హ్యాపీ బర్త్ డే బన్నీ.. జాతీయ అవార్డుగ్రహీత, చక్కటి అభినయ కౌశలం కలిగిన కథానాయకుడు అల్లు అర్జున్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్తులో బన్నీ మరిన్ని పురస్కారాలు, విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ పవన్ కళ్యాణ్ తెలిపాడు. మరోవైపు చిరంజీవి కూడా అల్లు అర్జున్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు డియర్ బన్నీ. ఈ సంవత్సరం మీకు సంతోషం, సక్సెస్‌లతో నిండలాని కోరుకుంటున్నాను. పుష్ప టీజర్ సూపర్‌గా ఉంది అంటూ రాసుకోచ్చాడు.

# మంచు కన్నప్పలో
# ప్రభాస్ కీ రోల్




టాలీవుడ్ నటుడు మంచు విష్ణు హీరోగా వస్తున్న తాజా చిత్రం 'కన్నప్ప' . మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బ్జడెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. రీసెంట్‌గా మహాశివరాత్రి కానుకగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ కూడా వదిలారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో విష్ణు జలపాతం నుంచి ఎంట్రీ ఇస్తూ.. బాణంను ఎక్కుపెట్టినట్లు కనిపిస్తున్నాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. తాజాగా మూవీకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో ఇప్పటికే మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో అగ్రహీరో ఈ సినిమాలో నటించబోతున్నాడు. బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించ నున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మేకర్స్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవల న్యూజి లాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఏప్రిల్‌లో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది.



# నిత్యామీనన్‌కు బర్త్‌డే విషెస్

మలయాళ బ్యూటీ నిత్యామీనన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తొలి సినిమా 'అలా మొదలైంది' తోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్న ఈ భామ ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. రీసెంట్‌గా 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చేసింది.

నిత్యామీనన్ పుట్టినరోజు సందర్భంగా నిత్యాకు సోషల్ మీడియా వేదికగా ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.ఇదిలావుంటే నిత్యా పుట్టినరోజు సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డియర్‌ఎక్స్. ఈ సినిమా కోలీవుడ్ దర్శకురాలు కామిని దర్శకత్వం వహిస్తుండగా.. బాస్క్ టైమ్ థియేటర్, పోస్టర్ మీడియా నెట్‌వర్క్ బ్యానర్‌లపై, ఆదిత్య అజయ్ సింగ్, రామ్కి సంయక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుంచి నిత్యా పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో పెళ్లి కూతురు గెటప్‌లో నిత్యా కనిపిస్తూ ఒకవైపు డ్రింక్.. మరోవైపు ఫోన్ పట్టుకుని ఉంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. వినయ్ రాయ్, నవదీప్, ప్రతీక్ బబ్బర్, దీపక్ పరంబోల్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# యానిమల్ కోసం ఎంతో
# కష్టపడ్డా: రష్మిక

'యానిమల్'లో గీతాంజలి పాత్రలో తనదైన నటనతో అభిమానుల్ని మెప్పించింది రష్మిక. విమర్శలతో పాటు ప్రశంసలు అందుకున్న ఈ చిత్రంలో కర్వాచౌత్ పండగ సందర్భంలో వచ్చే సన్నివేశంలో డైలాగులు సరిగ్గా చెప్పలేదంటూ ఆమె విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమెపై వస్తోన్న ట్రోల్స్ గురించి స్పందిస్తూ... 'యానిమల్'లో కొన్ని సన్నివేశాల్లో నా ముఖం, నటన, డైలాగ్ చెప్పే విధానం బాగాలేదని విమర్శిస్తున్నారు. అందులో కర్వాచౌత్ సన్నివేశం గురించి ఎక్కువ ట్రోల్స్ చేస్తున్నారు. కానీ.. ఆ సన్నివేశం ఈ సినిమాకే ప్రత్యేకం. ఒక్క సీన్‌లోనే ఎన్నో రకాల హావభావాల్ని పలికించాల్సి వచ్చింది. దాని కోసం నేనెంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు. అందులో నా నటన చూసి సెట్లో, థియేటర్లలో మంచి ప్రశంసలు వచ్చాయి. విచిత్రమేంటంటే.. 9 నిమిషాల సీన్‌లో 10 సెకన్ల డైలాగ్ బాగాలేదని నన్ను ట్రోల్స్ చేశారు. ఇలాంటి వాటిని నేను పట్టించుకోను. ఎలాంటి సన్నివేశాలకి ఏ విధంగా నటించాలో నాకు తెలుసు. అయినా ఎవరి అభిరుచి వాళ్లది. అందరికీ అన్నీ నచ్చాలని లేదు కదా' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక.



# మండుతున్న ఎండలు – ఎండుతున్న గొంతులు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- తాగునీటి కోసం తంటాలు
- ఎండుతున్న పంట పొలాలు
- ఆందోళనలో రైతులు
- సాగు, తాగునీటికి కటకట

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రోహిణికార్తెను మరిపించే విధంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి చివరి వారంలో ఒక్కసారిగా పెరిగిన ఎండలతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. సూర్యుని ప్రతాపానికి భూగర్భ జలాలు ఒక్కసారిగా పడిపోవడంతో తాగు. సాగునీటికి ఇబ్బందులు మొదలయ్యాయి. పలు మండలాల్లో వరి పంట చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. సాగునీటి సమస్యకు తోడు పలు గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బంది ప్రారంభమైంది. బాలారిష్టాలు దాటని మిషన్ భగీరథ కారణంగా పలు గ్రామాల్లో ట్యాంకులకు నీరెక్కక, మరికొన్ని గ్రామాల్లో పైపులైన్లలో లీకేజీలు ఏర్పడి ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఏప్రిల్ రెండో వారంలోనే పరిస్థితి ఇలా ఉంటే మే మాసాంతం వరకు సమస్య మరెంత జఠిలమవుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు అప్పుడే 40-45 డిగ్రీలకు చేరుకోవడంతో ఈసారి ఎండ తీవ్రత 48 నుంచి 50 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాసంగిలో వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సూచించింది.



## ఎండిన బోర్లు, బావులు

ఇప్పటికే హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాలోని అనేక గ్రామాల్లో తాగునీటికి తీవ్ర ఎద్దడి నెలకొంది. దీంతో దిక్కుతోచని ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ప్రత్యామ్నాయ పంటలకు వాతావరణం, నేల అనుకూలంగా లేకపోవడంతో తప్పని పరిస్థితిలో వరిసాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడిప్పుడే కొన్ని గ్రామాల్లో వరి కోతలు ప్రారంభం కాగా, మరో 15, 20 రోజుల్లో దాదాపు అన్ని గ్రామాల్లో వరి కోతకు వస్తుంది. ఈ సమయంలో బోరుబావులు, వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటి పోవడం, పంటలు ఎండిపోతున్నాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట మరి కొద్ది రోజుల్లో చేతికందే సమయంలో నీరందక ఎండిపోవడంతో రైతులు వాటిని కాపాడుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఓవైపు మండుతున్న ఎండలు, మరోవైపు అందని నీటితో పంటలు ఎండి పోతున్నాయని, కళ్ల ముందే పంట ఎండి పోతుంటే కడుపు తరుక్క పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## తాగునీటి కష్టాలు తీరేదెన్నడో

మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామని గత ప్రభుత్వం చెప్పినప్పటికి క్షేత్రస్థాయిలో చాలా గ్రామాల్లో భగీరథ నీళ్లు ప్రజలకు అందడం లేదు. ఓవైపు ఎండలతో అడుగంటుతున్న బావులు, బోరుబావులు, మరోవైపు భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మండలాల్లోని గ్రామాలకు భగీరథ నీళ్లు సరఫరా కావడం లేదు. సీపీడబ్ల్యూ కింద గతంలో వేసిన పైపులైను తరచు లీకేజీ అవుతుండడంతో భగీరథ నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అలాగే మిషన్ భాగీరథ నీరు రాని కాలనీలు, గ్రామాలకు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లే తాగునీటిని అందిస్తున్నప్పటికి ప్రజలకు సరిపడేంత రావడం లేదని, తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలాఉండగా పలు గ్రామాల్లోని నల్లాల్లో భాగీరథ నీరు చాల్లా సన్నగా రావడంతో రోజుకు కనీసం 200 లీటర్లు కూడా రావడంలేదని, దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలకు ఇప్పటి వరకు చుక్క భగీరథ నీరు అందక పోవడంతో చెరువు, బావినీటిని వినియోగిస్తున్నారు. వేసవి ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో అధికారులు మే, జూన్ మాసం వరకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మిషన్ భగీరథ పనులు పూర్తయ్యేలా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# టార్గెట్ రేవంత్.. కేసీఆర్ బిగ్ స్కెచ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. బీఆర్ఎస్ ముఖ్య నేతలను తమ వైపు తిప్పుకొని గులాబీ పార్టీని దెబ్బ తీసేందకు ప్రయత్నిస్తోంది. దీంతో, పార్లమెంట్ ఎన్నికల వేళ మాజీ సీఎం కేసీఆర్ కొత్త స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. రైతు సమస్యలపైన రేవంత్ ను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లలో గెలుపే లక్ష్యంగా రేవంత్ వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ లో చేరికలు పెరిగాయి. ప్రధానంగా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నారు. అటు బీజేపీ సైతం పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించాలని భావిస్తోంది.

అయితే, రాష్ట్రంలో తన పార్టీ లక్ష్యంగా జరుగుతున్న రాజకీయం వేళ కేసీఆర్ ఆలర్ట్ అయ్యారు. తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్దులను ఖరారు చేసారు. కేసీఆర్ పాలనలో చోటు చేసుకున్న అంశాలను రేవంత్ ప్రభుత్వం బయట పెడుతోంది. రాజకీయంగానూ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ సమయంలోనే కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పటికే రైతు సమస్యల పైన నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించారు. సీఎం రేవంత్ ను టార్గెట్ చేసారు. ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి పర్యటనలకు సిద్ధమయ్యారు. కేసీఆర్ తన పర్యటనను చేవేళ్ల నుంచే శ్రీకారం చుట్టానున్నారు. ప్రచారంలో బహిరంగ సభల కంటే బస్సు యాత్రలకే ప్రాధాన్యమని భావించిన ఆయన చేవెళ్ల బహిరంగ సభలో ప్రచారం చేయనున్నారు. బస్సు యాత్రల ద్వారా కేసీఆర్ ప్రతి నియోజకవర్గంకు వెళ్లే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. బస్సు యాత్రల ద్వారా ప్రజలకు దగ్గర కావచ్చనే నిర్ణయంతోనే ప్రచారానికి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. దీంతో, కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో ఏ అంశాలను ప్రధానంగా ప్రస్తావన చేస్తానేది కీలకంగా మారుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మెజార్టీ సీట్ల సాధన పైనే గురి పెట్టటంతో ఇప్పుడు కేసీఆర్ ఎన్నికల ప్రచారం సీట్ల గెలుపులో ఎలాంటి ఫలితాలు సాధిస్తారనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది.

# కొండెక్కిన కోడి ధర

## – రూ. 300 టచ్ చేసిన కేజీ చికెన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాన్‌వెజ్ ప్రియులకు నిజంగా ఇది షాకింగ్ న్యూసే. ఎందుకంటే చికెన్ ధరలు భారీగా పెరిగాయి. ఈనెల ప్రారంభంలో రూ. 160 -200 ఉన్న ధరలు ప్రస్తుకం అమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ప్రస్తుతం రూ. 300 వరకు పలుకుతోంది. దీంతో మధ్య తరగతి ప్రజలు చికెన్ కొనేందుకు జంకుతున్నారు. కోడిగుడ్లతోనే సరిపెట్టుకుంటున్నారు. కొందరికి ముక్కలేనేది ముద్ద దిగదు. సండే వచ్చిందంటే చాలా కచ్చితంగా నాన్‌వెజ్ ఉండాల్సిందే.

అలాంటి వారు గతంలో కేజీ కొంటే ప్రస్తుతం అరకేజీతో సరిపెట్టుకుంటున్నారు. అంతంత ధరలు పెట్టి కొనలేక, తినాలనే కోరికను చంపుకోలేక ఏదో అరకేజీతోనో పావుకేజీతోనో సరిపెట్టుకుంటున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైనే నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండ వేడిమి తట్టుకోలేక పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు చనిపోతున్నాయి. దీనికి తోడు పెళ్లిళ్లు, రంజాన్ నేపథ్యంలో హలీమ్ తయారీకి ఎక్కువగా చికెన్ వాడటం వల్ల డిమాండ్ అమాంతం పెరిగింది. ప్రస్తుతం రూ. 300 ఉన్న చికెన్ ధర రానున్న రోజుల్లో రూ.350 వరకు పెరిగే అవకాశముందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం



**వికారాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలిపోయింది. కారు సడెన్‌గా ఆగిపోయిం ది. దీంతో పోలీసులు ఉలి క్కిపడ్డారు. ఈ ఘటన లో ఎవరికీ గాయాలు కాలేదు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్తున్న సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయ కులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చు కున్నారు.

# వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే: హరీష్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉం టుందో తెలియదన్నారు. సోమవారం సిద్దిపేటలో జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాలకు మించి అధికారంలో ఉన్న రాష్ట్రాలు చాలా తక్కువ అని గుర్తు చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సెల్ఫ్ గోల్స్‌తో ఐదు సంవత్సరాల కంటే ముందే అధికారం కోల్పోయిందని చెప్పారు. తెలంగాణ మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమేనని స్పష్టం చేశారు.

హరీశ్ రావు వ్యాఖ్యలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఓ వైపు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు, కొంత మంది మంత్రులు సీఎం రేవంత్ రెడ్డిపైతీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. అందుకు ప్రధాని మోదీని కలిసినప్పుడు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉండటమే ఇందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. అనిశ్చితికి మారు పేరైనా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందో.. ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందో తెలియక దినదిన గడం నూరేళ్ల ఆయుష్షు లాగా పాలన సాగిస్తున్నది. ఇలాంటి తరుణంలో హరీశ్ రావు వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# పెద్దపల్లిలో కాంగ్రెస్ విజసం సాధిస్తుంది

## – జెన్‌కో ప్రాజెక్ట్ తెచ్చితీరుతాం – ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్):** పెద్దపల్లిలో గడ్డం వంశీని గెలిపిస్తే జెన్ కో పవర్ ప్లాంట్ తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదన్నారు. అత్యధిక సీట్లను గెలవ్ బోతున్నామని అన్నారు. గోదావరి ఖనిలో పెద్దపల్లి ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే తాము ఎన్నికల్లో పోటీ చెయ్యబోమంటూ ఛాలెంజ్ చేశారు. కాళేశ్వరం కట్టినా కరీంనగర్ ప్రజలకు చుక్కా నీరు రాలేదన్నారు. ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన కార్యకర్తలకు మంచి పదవులిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలని గడ్డం వంశీ రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాసమస్యలే తన సమస్యలుగా వంశీ ముందుకెళ్తున్నారు. అలాంటి వ్యక్తిని పార్లమెంట్ కు పంపించాల్సిన అవసరం ఉంది. కొత్త తరానికి మంచి చేయాలనే వంశీ జనంలోకి వచ్చారు.. ఈ ఎలక్షన్ కేవలం వంశీది కాదు..ప్రతీ కార్యకర్తది. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాకా వెంకటస్వామి ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారు. అన్నీ ఆలోచించే వంశీకి హైకమాండ్ టికెట్ ఇచ్చింది. ఉపాధి కోసం వంశీ ఓ ప్రణాళికతో ముందుకెళ్తారని శ్రీధర్ బాబు తెలిపారు. రామగుండలంలో వంశీకి 70 వేల మెజారిటీ రావాలన్నారు. రామగుండానికి ఐటీ హబ్, పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ ఓ మోడల్ ఎమ్మెల్యే.. ప్రజా సమస్యలను రోజు సీఎం దృష్టికి తీసుకెళ్తారని చెప్పారు. సింగరేణిలో మరో 7 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులే లేరని కేసీఆర్ చెప్పారు.. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ దృష్టిపెట్టిందన్నారు. ఓడిన బీఆర్ఎస్ కు ఓపిక ఉండాలి.. ప్రభుత్వానికి కనీసం సమయం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ ఇష్టానుసారంగా దూషిస్తున్నారు. తరుగు పేరుతో నష్టం జరిగితే కొప్పలు ఈశ్వర్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు శ్రీధర్ బాబు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588